**రిపోర్టర్లు కావలెను**

జనం కోసం నిరంతరం అక్షర సమరం చేసేందుకు దూసుకు వస్తున్న **'జర్నలిస్ట్ ఫైల్'** దినపత్రికకు ఏపీలో జిల్లా ప్రతినిధులుగా పనిచేయుటకు విలేకరులు కావలెను. తెలుగులో స్పష్టంగా మాట్లాడటం, ఆసక్తి, అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత. కొత్త వారికి అవకాశం ఉంటుంది.

సంప్రదించాల్సిన సెల్ నెం :
**9502535152, 7416812467**

ఆదివారం 23.06.2024

INK OF TRUTH

# జర్నలిస్ట్ ఫైల్

తెలుగు దినపత్రిక

సంపుటి - 32 సంచిక -141 www.journalistfile.com పేజీలు 4 వెల : రూ.5.00

# అయ్యన్న... మా గర్వం... మా గౌరవం





- పోరాట యోధుడు, బీసీ నేత అయ్యన్నను స్పీకర్‌గా చూస్తుంటే గర్వంగా ఉంది
- స్పీకర్ గా అత్యంత సీనియర్ నేత అయిన అయ్యన్న పాత్రుడి ఎంపిక హర్షణీయం
- శాసనసభ విలువలను గత ప్రభుత్వం మంట గలిపింది....దూషణలకు, వ్యక్తిత్వ హననానికి వేదిక చేసింది
- నేతలు, వారి కుటుంబ సభ్యులపై దారుణ వ్యాఖ్యలతో అసెంబ్లీని నాడు కౌరవ సభలా నడిపారు
- అహంకారంతో వ్యవహరించడం మంచిది కాదు...సభలో ప్రజల సమస్యలపై చర్చించాలి
- స్పీకర్ ఎన్నికపై అయ్యన్న పాత్రుడుకు అభినందనలు తెలుపుతూ సిఎం చంద్రబాబు తొలి ప్రసంగం

**అమరావతి ( జర్నలిస్ట్ ఫైల్ ):** శాసనసభ సాంప్రదాయాలను వికృత పోకడలతో గత ప్రభుత్వం దెబ్బతీసిందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. నాటి సభలో సమస్యలపై మాట్లాడటానికి మైక్ ప్రతిపక్ష సభ్యులకు మైక్ ఇవ్వలేదని.....దూషణలు, బూతులు, వెకిలి చేష్టలతో సభ విలువలను దెబ్బతీశారని చంద్రబాబు అన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తే సభలో దాడికి పాల్పడటంతో పాటు నీచంగా మాట్లాడి వ్యక్తిత్వం హననానికి పాల్పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. సార్వత్రిక ఎన్నికల్లో నేడు ప్రజలు తమకు ఘన విజయం అందించడంతో పాటు పెద్ద బాధ్యత అప్పగించారని...ప్రత్యర్థి పార్టీలకు చెందిన శాసనసభ సభ్యులను ఎగతాళి చేసి అవమాన పరచకూడదని సభలోని సభ్యులకు సూచించారు. శాసనసభ స్పీకర్ గా ఏకగ్రీవంగా ఎన్నికైన చింతకాయల అయ్యన్నపాత్రుడును చంద్రబాబు నాయుడు అభినందించారు. అనంతరం...స్పీకర్ స్థానం వం-కూ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రులు అచ్చెన్నాయుడు, సత్యకుమార్ యాదవ్ తో వెళ్లి అయ్యన్నపాత్రుడుని స్పీకర్ చైర్ లో కూర్చోబెట్టారు. అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు సభలో ప్రసంగించారు.

**బీసీ నేతను స్పీకర్ చూస్తుంటే సంతోషంగా ఉంది.**

"తెలుగు రాష్ట్రాల్లో సీనియర్ శాసనసభ్యులు, బీసీ నేతగా గుర్తింపు ఉన్న మిమ్మల్ని నేడు శాసనసభ అధ్యక్ష పదవిలో చూడటం సంతోషంగా ఉంది..గర్వంగా ఉంది. సభ్యులందరి ఆమోదంతో 16వ శాసనసభ స్పీకర్ గా ఏకగ్రీవంగా ఎన్నికైనందుకు అభినందనలు తెలుపుతున్నా. యువత రాజకీయాల్లోకి రావాలని నాడు ఎన్టీఆర్ ఇచ్చిన పిలుపుతో 23 ఏళ్ల వయసులో అయ్యన్నపాత్రుడు ఎమ్మెల్యేగా గెలిచారు. 7సార్లు ఎమ్మెల్యేగా, ఒక సారి ఎంపీగా, మంత్రిగా తెలుగురాష్ట్రాల్లో ప్రత్యేక ముద్ర వేశారు. ఏ పదవిచ్చినా దానికి వన్నె తెచ్చారు. నర్సీపట్నంలో టీడీపీ ఆవిర్భావం నుంచి ఆయనే పని చేస్తున్నారు. 16 ఏళ్లు మంత్రిగా పనిచేసిన అనుభవం ఉంది. టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడిగా 10 ఏళ్ల పాటు పార్టీకి సేవలందించారు. అయ్యన్న రాజీపడని నేత...విలక్షణ నేత. ఇప్పటికీ ఆయన ఫైర్ బ్రాండ్ గానే ఉన్నారు. కరుడుకట్టిన పసుపు యోధుడిగా ఆయనకు పేరుంది. నీతి, నిజాయితీ, నిబద్ధతను ఆయన పుణికిపుచ్చుకున్నారు. ఉత్తరాంధ్ర, విశాఖ అభివృద్ధికి కృషి చేశారు. కానీ అయ్యన్న పాత్రుడు తన రాజకీయ జీవితంలో ఏనాడూ పడని ఇబ్బందులు గత ఐదేళ్ల అనుభవించారు. ఆయన ఇంటిపై పోలీసులు దాడులు చేశారు...అక్రమంగా 23 కేసులు పెట్టారు. అయినా భయపడలేదు." అని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు.

**అన్నట్లుగానే నేడు గౌరవ సభకు వచ్చాను..**

"చట్టసభలకు రావడం అరుదైన అవకాశం. ఎన్నుకున్న ప్రజలకు ఏం చేయాలో గుర్తుపెట్టుకోవాలి. గెలిచి వచ్చిన మనందరిపై పవిత్రమైన బాధ్యత ఉంది. చట్టసభల్లో సభ్యుల ప్రవర్తన సరిగా ఉండాలి. మనం మాట్లాడే విషయాలన్నీ రాష్ట్రమంతా చూస్తుంది. ఆనాడు మేము 23 మంది సభ్యులం...జనసేన, బీజేపీ సభ్యులు సభలో లేరు. ఇదే సభలో నేను కూడా ఎంతో బాధపడ్డాను. నన్నూ, నా కుటుంబం గురించి ఇష్టానుసారంగా మాట్లాడితే నిరసన వ్యక్తం చేసేందుకు మైక్ కూడా ఇవ్వలేదు. ఇది గౌరవ సభ కాదు..మీరు నాకు మైక్ కూడా ఇవ్వడం లేదని నేను చెప్పాను. "నేను స్టేట్ మెంట్

2 లో

# సీఎంగారూ... భయపడేది లేదు

- అక్రమ కట్టడం ఆరోపణలతో వైఎస్సార్సీపీ కార్యాలయం కూల్చివేతపై జగన్ స్పందన



**అమరావతి ( జర్నలిస్ట్ ఫైల్ ):** తాడేపల్లి లోని వైఎస్సార్సీపీ కార్యాలయం కూల్చివేత ఘటనపై వైఎస్సార్సీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి స్పందించారు. ఆంధ్రప్రదేశ్ లో రాజకీయ కక్షసాధింపు చర్యలకు దిగిన చంద్రబాబు.. తన దమనకాండను మరో స్థాయికి తీసుకెళ్లారని ఎక్స్ వేదికగా మండిపడ్డారు.

"చంద్రబాబు నాయుడు ఒక నియంతలా తాడేపల్లిలో దాదాపు పూర్తి కావొచ్చిన కేంద్ర కార్యాలయాన్ని బుల్డోజర్లతో కూల్చివేయించారు. హైకోర్టు ఆదేశాలనూ బేఖాతరు చేశారు. రాష్ట్రంలో చట్టం, న్యాయం పూర్తిగా కనుమరుగైపోయాయి. ఎన్నికల తర్వాత చోటుచేసుకుంటున్న హింసాత్మక ఘటనలతో రక్తాన్ని పారిస్తున్న చంద్రబాబు.. ఈ ఘటన ద్వారా ఈ ఐదేళ్లపాటు పాలన ఏవిధంగా ఉండబోతుందనే హింసాత్మక సందేశాన్ని ఇవ్వకనే ఇచ్చారు...

అయినా ఈ బెదిరింపులకు, ఈ కక్షసాధింపు చర్యలకు వైఎస్సార్సీపీ తలొగ్గేది లేదు.. వెన్నుచూపేది అంతకన్నా లేదు. ప్రజల తరపున, ప్రజలకోసం, ప్రజలతోడుగా గట్టిపోరాటాలు చేస్తాం. దేశంలోని ప్రజాస్వామ్య వాదులంతా చంద్రబాబు దుశ్చర్యల్ని ఖండించాలని కోరుతున్నాను" అని వైఎస్ జగన్ ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు.

# లాజిక్ తో కూల్చేశారు

- నాడు అక్రమ కట్టడం పేరుతో ప్రజావేదిక కూల్చివేత
- నేడు అదే అక్రమ కట్టడం పేరుతో వైసీపీ కార్యాలయం కూల్చివేత
- ప్రభుత్వ దుశ్చర్యల్ని ప్రజాస్వామ్య వాదులంతా ఖండించాలన్న జగన్
- కోట్లాది రూపాయాల ప్రజాధనంతో నిర్మించిన ప్రజావేదికను కూల్చివేసినప్పుడు లేని బాధ... ఇప్పుడేందుకు వస్తోంది అని ప్రశ్నిస్తున్న కూటమీ
- ప్రభుత్వ నిర్మాణాన్నే కూలగొట్టినప్పుడు... ప్రైవేటు అక్రమ కట్టడాలను కూల్చేస్తే తప్పేంటి అంటున్న ప్రభుత్వం

**అమరావతి (జర్నలిస్ట్ ఫైల్ ):** గుంటూరు జిల్లా తాడేపల్లిలో నిబంధనలకు విరుద్ధంగా నిర్మిస్తున్న స్తున్నారనే అనే ఆరోపణలతో వైసీపీ కేంద్ర కార్యాలయాన్ని సీఆర్‌డీయే అధికారులు శనివారం వేకువఝామునే కూల్చేశారు. తాడేపల్లి మండలం సీతానగరంలో నిర్మాణంలోని వైసీపీ కార్యాలయాన్ని శనివారం ఉదయం 5.30 గంటల ప్రాంతంలో పోలీసుల పహారా మధ్య పొక్లెయినర్లు, బుల్డోజర్లతో సీఆర్‌డీయే అధికారులు కూల్చేశారు. ఫస్ట్ ఫ్లోర్ పూర్తయి, శ్లాబ్‌కు సిద్ధమవుతున్న తరుణంలో అధికారులు ఈ చర్యలు తీసుకున్నారు. నీటిపారుదల శాఖ స్థలంలో భవనం నిర్మిస్తున్నారని, అందుకే చర్యలు తీసుకున్నామని అధికారులు తెలిపారు. ఈ కట్టడాలను కూల్చే సమయంలో

2 లో

## స్పీకర్‌గా అయ్యన్న పాత్రుడు ఏకగ్రీవం



**అమరావతి ( జర్నలిస్ట్ ఫైల్ ) :** ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ స్పీకర్‌గా సీనియర్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు ఎన్నికయ్యారు. అసెంబ్లీ స్పీకర్ స్థానానికి ఒకే నామినేషన్ దాఖలుతో స్పీకర్‌గా అయ్యన్నపాత్రుడి లాంఛనం ఎన్నికయ్యారు. అయ్యన్నపాత్రుడు ఏకగ్రీవంగా స్పీకర్‌గా ఎన్నికైనట్టు ప్రొటెం స్పీకర్ గోరంట్ల బుచ్చయ్య చౌదరి శాసన సభలో ప్రకటించారు. దీంతో ఏపీ 16వ అసెంబ్లీ స్పీకర్‌గా అయ్యన్నపాత్రుడు వ్యవహరించనున్నాడు. అయ్యన్నపాత్రుడుని సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రులు అచ్చెన్నాయుడు, సత్యకుమార్ యాదవ్.. స్పీకర్ స్థానంలో కూర్చోబెట్టారు. ఈ సందర్భంగా అయ్యన్న పాత్రుడుకి సభలోని సభ్యులంతా అభినందనలు తెలిపారు.

## చంద్రన్నపై అచంచలమైన విశ్వాసంతో...

## రాజధానికి రూ.25 లక్షల విరాళం

- రాజధానికి రూ.25 లక్షల విరాళం ఇచ్చిన
- పొలం అమ్మి రాజధానికి విరాళం ఇచ్చిన వైద్య విద్యార్థిని అంబుల వైష్ణవి స్ఫూర్తిని అభినందించిన సీఎం చంద్రబాబు
- రాజధాని అమరావతికి బ్రాండ్ అంబాసిడర్ గా వైష్ణవిని నియమించిన సీఎం చంద్రబాబు
- పోలవరం కోసం మరో రూ.1 లక్ష విరాళం ఇచ్చిన వైష్ణవిని ప్రశంసించిన ముఖ్యమంత్రి
- తండ్రితో కలిసి రెండు చెక్కులు ముఖ్యమంత్రి చంద్రబాబుకు అందజేత



**అమరావతి ( జర్నలిస్ట్ ఫైల్ ):** ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి, రాష్ట్ర జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి వైష్ణవి అనే వైద్య విద్యార్థిని విరాళం అందించారు. ఏలూరు జిల్లా, ముదినేపల్లికి చెందిన అంబుల వైష్ణవి శనివారం ఉండవల్లి నివాసంలో సీఎం చంద్రబాబు నాయుడుని శనివారం

2 లో

## కష్టాలు వింటూ.. పరిష్కరిస్తూ... నేన్నున్నానంటూ భరోసా ఇస్తూ..

- ఆపన్నులకు అండగా డిప్యూటీ సీఎం పవన్



**అమరావతి ( జర్నలిస్ట్ ఫైల్ ):** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ శనివారం మధ్యాహ్నం అసెంబ్లీ నుంచి తిరిగి మంగళగిరి పార్టీ కేంద్ర కార్యాలయానికి వచ్చిన సందర్భంలో వివిధ ప్రాంతాల నుంచి తమ బాధలు చెప్పుకొనేందుకు వచ్చిన వారిని చూశారు. వెంటనే కాన్వాయి ఆపి ఆఫీస్ ముందు కుర్చీలు

2 లో

## పులివెందులలో జగన్ నివాసం వద్ద ఉద్రిక్తత.. కిటికీ అద్దాలు ధ్వంసం



**కడప ( జర్నలిస్ట్ ఫైల్ ) :** వైసీపీ అధినేత ఏపీ మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి సొంత ఇలాకలో ఉద్రిక్తత చోటు చేసుకుంది. మూడు రోజులుపాటు పర్యటనలో భాగంగా ఆయన పులివెందుల నివాసానికి వెళ్లారు. దీంతో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆందోళనకు దిగారు. గత ఐదేళ్ల

2 లో

# పులివెందులకు అన్నొచ్చిండు



**కడప (జర్నలిస్ట్ ఫైల్ ):** వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సొంత ఇలాఖా పులివెందుల చేరుకున్నారు. మూడు రోజులపాటు ఆయన ఇక్కడే గడపనున్నారు. సార్వత్రిక ఎన్నికలు ముగిసిన తర్వాత వైఎస్ జగన్ తొలిసారిగా పులివెందులకు వచ్చారు. శనివారం ప్రత్యేక విమానంలో విజయవాడ గన్నవరం విమానాశ్రయం నుంచి బయలు దేరిన జగన్ మధ్యాహ్నం 1.30 గంటకు కడప ఎయిర్ పోర్టుకు చేరుకున్నారు.

ఈ సందర్భంగా కడప పార్లమెంటు సభ్యులు వైఎస్ అవినాష్ రెడ్డి, వైసీపీ జిల్లా అధ్యక్షులు కె సురేష్ బాబు, రాజంపేట శాసనసభ్యులు ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి, కార్పొరేటర్లు ఆయనకు ఘన స్వాగతం పలికారు. పెద్ద ఎత్తున విమానాశ్రయాన్ని చేరుకున్న వైసీపీ కార్యకర్తలు జై జగన్.. జగనన్న జై.. అంటూ నినాదాలు చేసారు. అనంతరం వైఎస్ జగన్

2 లో

# చంద్రబాబుతో పోటీపడి పని చేస్తా

## తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి



**హైదరాబాద్( జర్నలిస్ట్ ఫైల్ ) :** తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమంలో ఏపీ సీఎం చంద్రబాబు నాయుడుతో పోటీ పడి పని చేసే అవకాశం వచ్చినందుకు సంతోషంగా ఉందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. శనివారం బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ – రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ 24వ వార్షికోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న రేవంత్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.

**ఆయన స్వర్గం నుంచి ఆశీర్వదిస్తారు..**

ఈ మేరకు ఎన్టీఆర్ ఆలోచనతో ఏర్పడ్డ బసవతారకం ఆసుపత్రి 24ఏళ్లుగా కోట్లాది మందికి సేవలందించడం

2 లో

# పులివెందులకు అన్నొచ్చిండు

(మొదటి పేజీ తరువాయి)

కడప నుంచి రోడ్డు మార్గాన పులివెందుల చేరుకున్నారు.
స్థానిక నేతలు కార్యకర్తలతో వైసీపీ అధినేత మాట మంతి నిర్వహించారు.
కాగా.. ఆదివారం, సోమవారం కడప జిల్లా నేతలు, ప్రధానంగా పులివెందుల కార్యకర్తలతో వైసీపీ అధినేత జగన్ భేటీ కానున్నారు. రాత్రికి పులివెందుల లోనే బస చేస్తారు.

**ఓటమిపై సమీక్ష.. కార్యాచరణపై దిశ నిర్దేశం**

రాష్ట్రంలో ప్రభుత్వం గెలవలేక పోవడానికి గల కారణాలు.. అందులోనూ ముఖ్యంగా ఉమ్మడి కడప జిల్లాలో ఏడు స్థానాల్లో ఓడిపోవడానికి సంబంధించిన అంశాలపై సుదీర్ఘంగా చర్చించనున్నట్లు తెలుస్తోంది. ఏడు నియోజకవర్గాల్లో కూటమి అభ్యర్థులు భారీ మెజార్టీలతో గెలిచారు. పులివెందులలో జగన్ పాటు జిల్లాలో మరో ఇద్దరు మాత్రమే గెలవడం అందరినీ ఆశ్చర్యానికి గురిచేసింది. ఈ పరిస్థితుల నడుమ జిల్లాలో పార్టీని బలోపేతం చేయటం.. క్యాడర్ లో ఉత్సాహాన్ని నింపి భరోసా కల్పించేందుకు ఈ పర్యటన చేపట్టారు. రానున్న రోజుల్లో పార్టీని మరింత బలంగా నడపటం కోసం కార్యకర్తలతో పాటూ ప్రతి ఒక్కరికీ అండగా ఉంటానని జగన్ హామీ ఇవ్వనున్నారు.

**జగన్ కాన్వాయ్ లో స్వల్ప ప్రమాదం..**

జగన్ కాన్వాయ్ కి తృటిలో ప్రమాదం తప్పింది. కడప విమానాశ్రయం నుంచి పులివెందులకు వెళ్ళుతుండగా కడప నగర శివార్లలోని రామరాజు పల్లి వద్ద కాన్వాయ్ లో వాహనాలు ఢీ కొన్నాయి. వాహన శ్రేణిలో ఇన్నోవా వాహనాన్ని ఫైర్ ఇంజన్ వాహనం ఢీకొంది. ఎవరికి గాయాలు కాకపోవడంతో ఊపిరి పీల్చుకున్నారు.

## కష్టాలు వింటూ.. పరిష్కరిస్తూ... నేన్నున్నానంటూ భరోసా ఇస్తూ..

(మొదటి పేజీ తరువాయి)

వేసుకొని బాధితులతో మాట్లాడి అర్జీలు తీసుకున్నారు. కొన్ని అర్జీలకి సంబంధించి అప్పటికప్పుడు అధికారులతో ఫోన్లో మాట్లాడారు.
వివిధ సమస్యలపై స్పందించిన ఆయన అప్పటికప్పుడు అధికారులతో మాట్లాడి తమ బాధలు చెప్పుకున్న వారి సమస్యలను పరిష్కరించాలంటూ ఆదేశించారు.. అలాగే. తమ ఇంటి ఆడబిడ్డ కనిపించకపోవడంతో మిస్సింగ్ అంటూ ఫిర్యాదు ఇచ్చామని,అయితే నేటి వరకూ దానిపై ఎటువంటి చర్యలు లేవని ఒక మహిళ పవన్ దృష్టికి తెచ్చింది.. దీంతో ఆయన సంబంధిత పోలీస్ అధికారికి ఫోన్ చేసి వెంటనే మిస్సింగ్ అయిన మహిళ కేసును వెంటనే దర్యాప్తు చేయాలని ఆదేశించారు.

## చంద్రన్నపై అచంచలమైన విశ్వాసంతో... రాజధానికి రూ.25 లక్షల విరాళం

(మొదటి పేజీ తరువాయి)


కలిసి విరాళం అందించారు. అమరావతి నిర్మాణానికి రూ. 25 లక్షలు, పోలవరం ప్రాజెక్టుకు రూ. 1 లక్ష చొప్పున విరాళం ఇస్తూ సీఎం చంద్రబాబుకు చెక్కు అందించారు. తమకున్న మూడు ఎకరాల భూమిలో ఎకరా అమ్మగా వచ్చిన రూ. 25 లక్షలను రాజధానికి, తన బంగారు గాజులు అమ్మగా వచ్చిన రూ. 1 లక్షను పోలవరానికి విరాళంగా అందించినట్లు వైష్ణవి తెలిపారు. రాజధానిని నిర్మిద్దాం, రాష్ట్రాన్ని అభివృద్ధి చేద్దాం అనే ఆలోచనతో పనిచేస్తున్న ప్రభుత్వానికి తనవంతుగా ఈ విరాళం ఇచ్చినట్లు ఆమె తెలిపారు. రాజధాని నిర్మాణం కోసం వైష్ణవి పొలం అమ్మి మరీ విరాళం ఇవ్వడం గొప్ప విషయం అని చంద్రబాబు అన్నారు. ప్రస్తుతం విద్యార్థిగానే ఉన్న వైష్ణవి....తండ్రి సహకారంతో రాజధాని కోసం, పోలవరం కోసం విరాళం ఇవ్వడం ఎంతో గొప్ప విషయం అన్నారు. నేటి యువతకు వైష్ణవి ఒక స్ఫూర్తిగా నిలుస్తుందని చంద్రబాబు అభిప్రాయ పడ్డారు. ఇలాంటి యువత కలలు తమ ప్రభుత్వం నిజం చేస్తుందని చంద్రబాబు అన్నారు. ఎటువంటి లాభాపేక్షలేకుండా ఇంత చిన్న వయసులో ఇంత గొప్ప మనసు చాటిన వైష్ణవిని సీఎం శాలువా కప్పి సత్కరించారు. స్ఫూర్తి దాయకంగా నిలిచిన వైష్ణవిని సీఎం అమరావతి కి బ్రాండ్ అంబాసిడర్ గా నియమిస్తున్నట్లు ప్రకటించారు. వైష్ణవి విజయవాడలోని ఓ మెడికల్ కాలేజ్ లో ప్రస్తుతం ఎంబిబిఎస్ సెకండ్ ఇయర్ చదువుతున్నారు. ఈ సందర్భంగా వైష్ణవితో పాటు, ఆమె తండ్రి అంబుల మనోజ్ ను సిఎం చంద్రబాబు అభినందించారు.

## 2400 లీటర్ల నాటు సారా ధ్వంసం



**కర్నూలు ( జర్నలిస్ట్ ఫైల్ ):** కర్నూలు నగరంలోని, బంగారు పేటలో శనివారం నిర్వహించిన కార్డెన్ సెర్చ్ లో పట్టుబడిన 2400 లీటర్ల నాటు సారా బెల్లం ఊటను పోలీసులు ధ్వంసం చేశారని కర్నూలు జిల్లా ఎస్పీ జి కృష్ణ కాంత్ అన్నారు. శనివారం ఉదయం జిల్లా ఎస్పీ జి. కృష్ణకాంత్ ఆదేశాల మేరకు కర్నూలు సబ్ డివిజన్ డిఎస్పీ కె. విజయ శేఖర్ ఆధ్వర్యంలో కర్నూలు రెండవ పట్టణ పోలీసులు , సెబ్ పోలీసులు కలిసి కర్నూలు బంగారు పేటలో నాటు స్థావరాల పై పోలీసులు దాడులు నిర్వహించారు. ఈ కార్డన్ సెర్చ్ ఆపరేషన్ దాడుల్లో 2 వేల 400 వందల లీటర్ల నాటు సారా ఊట బెల్లం ను ధ్వంసం చేశారు. 150 లీటర్ల నాటు సారా , 100 కేజీల నల్లబెల్లం ను స్వాధీనం చేసుకున్నారు. ఈ దాడులలో కర్నూలు డిఎస్పీతో పాటు కర్నూలు టు టౌన్ సిఐ ఇంతియాజ్ భాషా , కర్నూలు ఒకటవ పట్టణ సిఐ పవన్ కుమార్, కర్నూలు నాల్గవ పట్టణ సిఐ శంకరయ్య, కర్నూలు సెబ్ సిఐ నరసనాయుడు, మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్. విశ్వేశ్వర రెడ్డి, టు టౌన్ ఎస్సై శ్రీధర్ బాబు , సెబ్ ఎస్సై రెహనా బేగం, మున్సిపల్ శానిటరీ సూపర్ వైజర్ నాగరాజు, శానిటరీ ఇన్స్ పెక్టర్లు మృతుజావళి, మునిస్వామి, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.


## స్పీకర్ అయ్యన్నపై డిప్యూటీ సీఎం పవన్ ప్రశంసల వర్షం



**అమరావతి ( జర్నలిస్ట్ ఫైల్ ):** ఏపీ అసెంబ్లీ స్పీకర్‌గా సీనియర్ నాయకుడైన అయ్యన్నపాత్రుడిని కూటమి ఏకగ్రీవంగా ఎన్నుకుంది. ఈ క్రమంలో టీడీపీ నుంచి సీఎం చంద్రబాబు, జనసేన తరుపున పవన్ కల్యాణ్, బీజేపీ తరపున సత్య కుమార్ ముగ్గురు కలిసి అయ్యన్నపాత్రుడిని స్పీకర్ కుర్చీలో కూర్చోబెట్టారు. అనంతరం ఆయనకు శుభాకాంక్షలు తెలుపుతూ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కవితను చెప్పారు. అలాగే దశాబ్దాలుగా ప్రజలు ఏపీ అసెంబ్లీలో అయ్యన్న వాడివేడిగా చూశారని.. ఇక నుంచి ప్రత్యర్థులను తిట్టే అవకాశం ఆయనకు లేదని.. సభలో ఎవరైన తిట్టుకుంటే ఆయనే కంట్రోల్ చేయాలని.. ఏపీ ప్రజలు ఇక నుంచి అయ్యన్న హుందాతనాన్ని చూస్తారని పవన్ కల్యాణ్ ధీమా వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం వ్యక్తిగత దూషణలతో రాష్ట్రాభివృద్ధిని ఆపేసిందని.. భాష మనసులను కలపడానికే.. కాని విడగొట్టడానికి కాదన్నారు. ఎంత జఠిలమైన సమస్య అయిన చర్చల ద్వారా పరిష్కరించుకోవచ్చన్నారు. అలాగే ఆంధ్ర ప్రదేశ్ అసెంబ్లీ సభాపతిగా ఎన్నికైన అయ్యన్నపాత్రుడుకి జనసేన తరపున శుభాకాంక్షలు తెలుపుతున్నానన్నారు.

# 25, 26 తేదీల్లో సీఎం చంద్రబాబు కుప్పం పర్యటన

**అమరావతి ( జర్నలిస్ట్ ఫైల్ ):** టీడీపీ అధినేత, సీఎం చంద్రబాబు నాయుడు తన సొంత నియోజకవర్గం కుప్పంలో రెండు రోజుల పాటు పర్యటించనున్నారు. ఈ మేరకు అధికారులు సీఎం పర్యటన వివరాలను విడుదల చేశారు. 25న మధ్యాహ్నం 12:30 కు కుప్పం పీఈఎస్ మెడికల్ కళాశాల వద్దకు చేరుకోనున్న సీఎం.. మధ్యాహ్నం 1 గంటకు అన్న క్యాంటీన్‌ను ప్రారంభిస్తారు.
అనంతరం 1:30కి ఎన్టీఆర్ విగ్రహం వద్ద జరిగే బహిరంగ సభలో పాల్గొని ప్రసంగించనున్నారు. 3:30కి పీఈఎస్ మెడికల్ కళాశాలలోని ఆడిటోరియంలో జిల్లా అధికారులతో సమీక్షా సమావేశం.. సాయంత్రం 6 గంటలకు ఆర్



అండ్ బీ అతిథి గృహంలో కుప్పం నియోజకవర్గ సమన్వయ కమిటీ సమావేశంలో పాల్గొంటారు. రాత్రి 8 గంటలకు కుప్పం ఆర్ అండ్ బీ అతిథి గృహంలో బస చేస్తారు. 26న ఉదయం 10 గంటలకు జిల్లా నేతలతో సమీక్షా సమావేశం.. ఉదయం 11 గంటలకు ప్రజల నుండి వినతులను స్వీకరించనున్నారు.
మధ్యాహ్నం 12 గంటలకు శాంతిపురం మండలంలోని గుండిశెట్టిపల్లి వద్ద కాలువను పరిశీలిస్తారు. మధ్యాహ్నం ఒంటి గంట నుంచి రెండు గంటల వరకు విశ్రాంతి.. మధ్యాహ్నం 2 గంటల నుండి 4 గంటల వరకు పీఈఎస్ కళాశాలలోని ఆడిటోరియంలో నియోజకవర్గ నాయకులతో సమావేశం కానున్నారు. సాయంత్రం 4:30 గంటలకు రెండు రోజుల కుప్పం పర్యటన ముగించుకుని తిరుగు ప్రయాణం కానున్నారు.

# అయ్యన్న ... మా గర్వం ... గౌరవం

(మొదటి పేజీ తరువాయి)

ఇవ్వాలనుకున్నా....మీరు మైక్ ఇవ్వలేదు...అయినా నాకు బాధలేదు. మళ్లీ చెపుతున్నా ముఖ్యమంత్రిగానే సభకు వస్తాను...ఇది కౌరవసభ...గౌరవ సభ కాదు...ఇలాంటి సభలో ఉండనని చెబుతున్నా...నా అవమానం ప్రజలు అర్థం చేసుకుని నిండు మనసుతో ఆశీర్వదించాలని" అని చెప్పి 2022 నవంబర్ 19న సభ నుండి బయటకు వచ్చాను. ఇప్పుడు ప్రజలు, మీ అందరి ఆశీస్సులతో అసెంబ్లీలో సీఎంగా అడుగుపెట్టాను." అని సీఎం చంద్రబాబు తెలిపారు.

**ఏ మహిళకూ అవమానం జరగనివ్వను**

"నేను 9 సార్లు ఎమ్మెల్యేగా గెలిచాను...నాకొచ్చినన్ని అవకాశాలు తెలుగురాష్ట్రాల్లో ఎవరికీ రాలేదు. 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా చేశాను...15 ఏళ్లు ప్రతిపక్ష నేతగా పనిచేశాను. తిరుపతిలో నాపై బాంబు దాడి చేశారు...ఆరోజు కూడా నాకు కన్నీళ్లు రాలేదు. కానీ సభతో, రాజకీయాలతో సంబంధం లేని నా సతీమణిపై నీచంగా మాట్లాడారు. రాష్ట్రంలో గౌరవంగా బతికే ప్రతి ఆడబిడ్డపై సోషల్ మీడియాలో నీచంగా పోస్టులు పెట్టారు. ఎంతో మంది ఆడబిడ్డలు ఆ బాధ తట్టుకోలేక కన్నీళ్లు పెట్టుకున్నారు. అలాంటి వ్యక్తులు, నేతలు, పార్టీ రాష్ట్రానికి అరిష్టమని ప్రజలు భావించి మమ్మల్ని గెలిపించారు. గతంలో నాకు, రాష్ట్రంలోని మహిళలకు జరిగిన అవమానం మరెవరికీ జరగనివ్వను. నా జీవితాంతం ప్రజలకు రుణపడి ఉంటాను. మళ్లీ జన్మంటూ ఉంటే తెలుగు గడ్డపై పుట్టి రుణం తీర్చుకుంటాను. ఎక్కడో అమెరికాలో ఉండేవాళ్లు వచ్చి మొన్నటి ఎన్నికల్లో ఓటేశారు. ఇతర రాష్ట్రాల్లో ఉపాధి కోసం వెళ్లిన పేదలు కూడా వచ్చి ఓటు వేశారు. ఏపీని కాపాడుకోవాలని ఎన్డీఏ ఇచ్చిన పిలుపుతో వచ్చారు. వారందరి రుణం తీర్చుకోవాలి. ఆ తరహా చర్చలకు, కార్యక్రమాలకు ఈ సభ వేదిక కావాలి" అని సీఎం చంద్రబాబు తెలిపారు.

**ప్రజలు ఇచ్చింది అధికారం కాదు...బాధ్యత**

"2019 ఎన్నికల్లో మాకు 23 సీట్లు వచ్చాయి...నాకు బాధేసింది. 2019లో 23వ తేదీన ఫలితాలు వస్తే.... 23 సీట్లు వచ్చాయని ఎగతాళి చేశారు. ఇప్పుడు కూటమికి 164 సీట్లొచ్చాయి....విడదీసి కూడితే 11 వస్తుంది. రాజధాని కోసం 1136 రోజులు అమరావతిలో ఆడబిడ్డలు ఉద్యమం చేశారు. ఆ నెంబర్లు కలుపుకున్నా 11 వస్తుంది. నేడు వైసీపీ గెలిచింది 11 చోట్లమాత్రమే. పవన్ కల్యాణ్ ను అసెంబ్లీ గేటు కూడా తాకనివ్వమని పెద్ద పెద్ద డైలాగులు చెప్పారు. ఆయన పార్టీ అభ్యర్థులు 21 సీట్లలో పోటీ చేస్తే 21 గెలిచారు. వై నాట్ 175 అన్నారు...ప్రజలు 11 సీట్లు ఇచ్చారు. ఎక్కడ తగ్గాలో కాదు...ఎక్కడ గెలవాలో అక్కడ గెలిచిన వ్యక్తి పవన్ కల్యాణ్. ఇది 16వ శాసనసభ...నా జీవితంలో ఎప్పుడూ చూడని విధంగా 15వ సభ జరిగింది. జరిగిన పరిణామాలతో అది కౌరవ సభగా మనం భావించాం. 16వ సభను అత్యున్నత సభగా మనం నిర్వహించాలి. 24 గంటలూ మనం ప్రజలతో ఉండాలి. ప్రజలకు జవాబుదారీతనంతో ఉండాలి. ప్రజలు మనకు అధికారం ఇవ్వడం కాదు... రాష్ట్రాన్ని గాడిలో పెట్టాలని ముఖ్యమైన బాధ్యత ఇచ్చారు." అని సీఎం చంద్రబాబు అన్నారు.

**రాజధాని కట్టాలి...పోలవరం పూర్తి చేయాలి**

"ప్రజా జీవితాన్ని మార్చే శక్తి ప్రభుత్వ విధానాలకు ఉంటుంది. ఆ విధానాలకు రూపకల్పన చేసేది మన చట్టసభలే. భారతదేశంలో పీవీ నరసింహారావు ఆర్థిక సంస్కరణలు ప్రవేశపెట్టారు. ఆయన ప్రవేశపెట్టిన సంస్కరణలను ఆదర్శంగా తీసుకుని ఉమ్మడి ఏపీలో అనేక సంస్కరణలు తీసుకొచ్చాం. 25 ఏళ్ల క్రితం తీసుకున్న నిర్ణయాల ప్రభావం మనకు కనపడుతోంది. హైదరాబాద్ నగరం బెస్ట్ సిటీగా ఉందంటే మనం తీసుకున్న నిర్ణయాలే కారణం. నేడు భారత్ ప్రపంచంలోనే 5వ ఆర్థిక వ్యవస్థగా ఉంది....మరో నాలుగైదేళ్లలో 3వ ఆర్థిక వ్యవస్థగా తయారవుతుంది. 2047 వికసిత భారత్ మన కల కావాలి. అందుకు అగుణంగా సభలో చర్చలు, నిర్ణయాలు, పాలసీలు రావాలి. సభలో దూషణలు, వెకిలి చేష్టలు లేకుండా హుందాగా ముందుకుపోవాలి. 16 సభలు గమనిస్తే టంగుటూరి ప్రకాశం పంతులు, మెటూరి హనుమంతురావు, ఎంజీ రంగా, కాళేశ్వరరావు, కాసాని వెంకటరత్నం లాంటి వారు శాసనసభకు ప్రాతినిధ్యం వహించారు. ఎన్టీఆర్ చరిత్ర సృష్టించిన యుగ పురుషుడు..వారందరూ మనకు ఆదర్శం కావాలి. నేను కోరుకునేది ఒకటే...రాజ్యాంగస్ఫూర్తి నిలుస్తుందని, ప్రజాస్వామ్యాన్ని కాపాడతారని, ఈ సభ హుందాగా నడుస్తుందని నమ్ముతున్నాను. మనం రాజధాని కట్టుకోవాలి...పోలవరం పూర్తిచేసుకోవాలి. నదుల అనుసంధానం చేసుకోవాలి... పెట్టుబడులు రావాలి...యువతకు ఉద్యోగాలు రావాలి. బడుగులకు న్యాయం చేయాలి. ఈ లక్ష్యాల సాధన కోసం సభను సజావుగా నడిపించుకోవాలి. మీ ఆధ్వర్యంలో జరిగే సభ ద్వారా ఏపీ ప్రపంచంలో నెంబర్ వన్ గా ఉండేందుకు, పేదరికం లేని రాష్ట్రంగా తయారుచేసేందుకు, ఆర్థిక అసమానతలు తగ్గించేందుకు అడుగులు పడాలని, ఆ తరహా చర్చలు సాగానలి కోరుకుంటున్నాను. సభను సమర్థవంతంగా నడిపేందుకు మీకు దేవుడు శక్తిని ఇవ్వాలని, మంచి ఆరోగ్యం ప్రసాదించాలని దేవుడిని వేడుకుంటున్నాను" అని సీఎం చంద్రబాబు నాయుడు శాసనసభలో అన్నారు.

# ఎన్నికల సమయంలో బదిలీలు చేసిన తహాశీల్దార్లను తిరిగి పాత జిల్లాలకు బదిలీ చేయాలి

- రెవెన్యూ మంత్రికి ఏపీ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ విజ్ఞప్తి



**అమరావతి (జర్నలిస్ట్ ఫైల్ ):** అసెంబ్లీ మరియు పార్లమెంట్ సార్వత్రిక ఎన్నికల నిర్వహణ దృష్ట్యా ఎలక్షన్ కమీషన్ ఆదేశాల మేరకు బదిలీ చేసిన తహాశీల్దార్లను తిరిగి పాత జిల్లాలకు కేటాయించాలని రెవెన్యూ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్ ను ఏపీ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్ష , ప్రధాన కార్యదర్శులు బొప్పరాజు వెంకటేశ్వర్లు, కే. రమేష్ కుమార్ విజ్ఞప్తి చేశారు.
ఈ మేరకు శనివారం మంత్రికి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా బొప్పరాజు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... ఎలక్షన్ కమీషన్ ఆదేశాల మేరకు చీఫ్ కమిషనర్ ఆఫ్ లాండ్ అడ్మినిస్ట్రేషన్ ... రాష్ట్రంలోని దాదాపు 800 మంది తహాశీల్దార్లను ఇతర జిల్లాలకు బదిలీపై పంపడం జరిగిందని, ఎన్నికల కోడ్ ముగిసేవరకు వారికి కేటాయించిన జిల్లాలలో పనిచేయాలని ఆదేశించారు అని తెలిపారు. అయితే, ఆనవాయితీ ప్రకారం గత దశాబ్దాలుగా సాధారణ ఎన్నికల నిర్వహణ పూర్తి కాగానే, అందరూ తహాశీల్దార్లను వారి వారి జిల్లాలకు తిరిగి పంపడం జరుగుతోందని మంత్రికి వివరించారు.
తహసీల్దార్లు తిరిగి వారి వారి జిల్లాలకు పంపే ఆనవాయితీ ఉన్నందున.. ప్రస్తుతం ఎన్నికల కోడ్ కూడా ముగిసిన నేపథ్యంలో... అందరూ తహసీల్దార్లను తిరిగి వారి వారి పాత జిల్లాలకు బదిలీ చేయాలని మంత్రిని కోరారు. వీరి విజ్ఞప్తిపై మంత్రి అనగాని సత్యప్రసాద్ స్పందిస్తూ... దీనిపై తక్షణమే ఉన్నతాధికారులతో, ప్రభుత్వ పెద్దలతో చర్చించి, వెంటనే ఉత్తర్వులు వెలువడేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# కూల్చివేత ముమ్మాటికీ కక్షసాధింపే : మాజీ మంత్రి అంబటి

**అమరావతి (జర్నలిస్ట్ ఫైల్ ):** గుంటూరు జిల్లా తాడేపల్లిలో కొత్తగా నిర్మిస్తున్నవైసిపి కార్యలయం కూల్చివేత రాజకీయ కక్ష సాధింపు చర్యేనని మాజీ మంత్రి అంబటి రాంబాబు అన్నారు. కూల్చిన పార్టీ ఆఫీసును మాజీ మంత్రి అంబటి రాంబాబు, ఎమ్మెల్సీలు అప్పిరెడ్డి, హనుమంతరావు, మాజీ రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్ మందపాటి శేషగిరి, స్థానిక నేతలతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి అంబటి రాంబాబు మాట్లాడుతూ.. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత కక్షసాధింపు చర్యలు చేపట్టిందని విమర్శించారు. ఏ ప్రభుత్వం అయిన వారి పార్టీ కార్యాలయాలకు స్థలం కేటాయింపు చేసుకోవచ్చనే నిబంధనలు అప్పట్లో టీడీపీ ప్రభుత్వంలోనే అమలు చేశారని తెలిపారు.



గత ప్రభుత్వ హాయంలో మంగళగిరిలో టీడీపీ రాష్ట్ర కార్యలయం ఏర్పాటు చేసిందని.. దానిలో వాగు పోరంబోకు ఉందనే విషయంపై కోర్టులో కేసు నడుస్తున్నాయని ఆరోపించారు. ప్రజలకు సేవ చేసేందుకు వచ్చారా లేక కక్షసాధింపు చర్యలు చేయడానికేనా అంటు ప్రశ్నించారు. ఆఫీసు నిర్మాణం కోసం కేబినెట్ ఆమోదం పొందాకే స్థలాన్ని తీసుకున్నామని తెలిపారు. నాడు ప్రజా వేదిక కుల్చినప్పుడు కక్షసాధింపు అన్నారు. నేడు పోలీసులను అడ్డంపెట్టుకుని నిర్మాణ దశలో ఉన్న భవనం కూల్చివేత దేనికి నిదర్శనం అని ప్రశ్నించారు. అధికారం ఏవరికి శాశ్వతం కాదనే విషయం మీకు తెలిసిన విషయమే. కాని ఇలా కక్షసాధింపు చర్యలు సబబు కాదనే విషయం పరిగణలో ఉంచుకోవాలని హితవు పలికారు. ఏది ఏమైనా ఇది ముమ్మాటికీ కక్షసాధింపని, అటవిక చర్యని దీనిపై న్యాయస్థానంలో పోరాటం చేస్తామన్నారు.

# విశాఖ వైసీపీ కార్యాలయానికి జీవీఎంసీ నోటీసులు..!

**విశాఖపట్నం (జర్నలిస్ట్ ఫైల్ ):** ఒక వైపు అమరావతిలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయానికి చట్టబద్ధత లేదంటూ నిర్మాణంలో ఉన్న కార్యాలయాన్ని కూల్చేసిన రోజునే విశాఖలోని పార్టీ ఆఫీస్‌కు గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ నోటీసులు ఇచ్చింది. అమరావతిలో నిర్మాణాల కూల్చివేత పూర్తయిన వెంటనే విశాఖ పార్టీ కార్యాలయానికి నోటీసులు ఇవ్వడం ఆసక్తికరంగా మారింది. ఐదేళ్ల పాటు అధికారంలో ఉన్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కనీసం అనుమతులు లేకుండా కార్యాలయాలను ఎలా నిర్మించిందనే ఇప్పుడు రాష్ట్ర వ్యాప్తంగా హాట్ టాపిక్‌గా మారింది. ఎండాడలోని సర్వే నంబర్ 175/4 లో 2 ఎకరాలలో స్థలంలో అనుమతులు లేకుండా నిర్మాణాలు చేశారని మున్సిపల్ కార్పొరేషన్ నోటీసులలో అభ్యంతరం వ్యక్తం చేసింది. జీవీఎంసీ నుంచి కాకుండా అనుమతులు కోసం వీఎంఆర్‌డీఏకు దరఖాస్తు చేయడం, అక్కడా అనుమతులు రాకుండానే నిర్మాణాలు పూర్తి చేయడంపై వివరణ కోరింది. వారం రోజుల్లోపు సరైన వివరణ ఇవ్వకపోతే తదుపరి చర్యలు ఉంటాయంటూ జోన్ 2 టౌన్ ప్లానింగ్ అధికారులు వైఎస్ఆర్సీపీ కార్యాలయానికి నోటీసు అంటించారు.

# చంద్రబాబుతో పోటీపడి పని చేస్తా

(మొదటి పేజీ తరువాయి)

సంతోషం ఉందన్నారు. పేదలకు సేవలందించే ఉద్దేశంతో ఆనాడు ఎన్టీఆర్ ఈ ఆసుపత్రి నిర్మాణానికి పూనుకున్నారని, ఎన్టీఆర్ ఆలోచన విధానాలను కొనసాగించాలని చంద్రబాబు నాయుడు ఆసుపత్రిని పూర్తి చేసి పేదలకు సేవలు అందించేలా చేశారని కొనియాడారు. పేదలకు వైద్య సేవలు అందించాలన్న ఎన్టీఆర్ ఆలోచనలు అమలవుతున్న తీరు చూసి ఆయన మనల్ని స్వర్గం నుంచి ఆశీర్వదిస్తారు. ఆసుపత్రికి సంబంధించి ఎలాంటి సహకారం కావాలన్నా మా ప్రభుత్వం అండగా ఉంటుంది. అభివృద్ధి, సంక్షేమంలో ప్రపంచానికి తెలుగు రాష్ట్రాలు ఆదర్శంగా నిలవాలని అన్నారు.

**ఎన్టీఆర్ ఇచ్చిన వారసత్వం..**

ఇక తెలంగాణలో హెల్త్ టూరిజం హబ్ ను ఏర్పాటు చేయాలని మా ప్రభుత్వం ఆలోచిస్తోంది. అన్ని రకాల వైద్య సేవలు అందేలా హెల్త్ టూరిజం హబ్ ముందుకెళ్తుంది. ఇందులో బసవతారకం ఆసుపత్రికి చోటు ఖచ్చితంగా ఉంటుంది. వెయ్యి ఎకరాల్లో హెల్త్ టూరిజం హబ్ ను ఏర్పాటు చేయాలనుకుంటున్నాం. ప్రపంచ దేశాల నుంచి ఎవరైనా హైదరాబాద్ కు వస్తే అన్ని రకాల వైద్య సేవలు అందుతాయనేలా తీర్చిదిద్దుతాం. రాజకీయం, సంక్షేమం ఎన్టీఆర్ వారసత్వంగా ఇచ్చారు. ఎన్టీఆర్ మూడో తరం కూడా దీనిని మరింత ముందుకు తీసుకెళ్లాలని ఆకాంక్షిస్తున్నాని ఆయన చెప్పుకొచ్చారు.

# లాజిక్‌తో కూల్చేశారు

(మొదటి పేజీ తరువాయి)

అటు వైపు కార్యకర్తలు, నేతలు రాకుండా పోలీసులు చర్యలు తీసుకున్నారు. తర్వాత భారీ భద్రత మధ్య కూల్చివేతలు సాగాయి. నిర్మాణంలో ఉ?న్న ఈ భవనాన్ని కూల్చేయాలన్న సీఆర్‌డీయే ప్రిలిమినరీ ప్రొసీడింగ్స్‌ను సవాల్‌చేస్తూ వైసీపీ హైకోర్టును ఆశ్రయించింది. ఇదే విషయాన్ని సీఆర్‌డీయే కమిషనర్ దృష్టికి వైసీపీ న్యాయవాది తీసుకెళ్లారు. అయినప్పటికీ సీఆర్‌డీఏ కూల్చివేతలు చేపట్టింది. ఈ మరోసారి హైకోర్టు దృష్టికి తీసుకెళ్తామని వైసీపీ చెబుతోంది.

**ఇది అక్రమ నిర్మాణమేనా?**

తాడేపల్లిలోని 17 ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని ఆధీనంలోకి తీసుకుని రెండు ఎకరాల స్థలంలో అతి పెద్ద పార్టీ కార్యాలయాన్ని వైసీపీ నిర్మిస్తోందని సీఆర్డీయే ఆరోపణ చేస్తోంది. కాంపౌండ్‌లోని ఆర్ఎస్ నెం. 202-ఏ-1లోని 870.40 చదరపు మీటర్ల స్థలంలో జరుగుతున్న ఈ అక్రమ కట్టడంపై, ఇప్పటికే అధికారులు నోటీసులు ఇచ్చారు. నిబంధనల ప్రకారమే నిర్మాణంలోని కట్టడాన్ని కూల్చేసినట్టు అధికారులు స్పష్టంచేశారు. తాడేపల్లిలోని 17 ఎకరాల ఇరిగేషన్ శాఖకు చెందిన ప్రభుత్వ స్థలంలో తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రజలకు తాగునీటి కొరత తీర్చేందుకు 2019కి ముందు టీడీపీ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. తాగునీటి సరఫరా ప్లాంట్ ఏర్పాటునకు సన్నాహాలు చేసింది. వందల కోట్ల రూపాయల విలువ చేసే విలువైన 17 ఎకరాల ప్రభుత్వ స్థలంలో తమ పార్టీ కార్యాలయానికి ఆనాటి ప్రభుత్వం రాసి ఇచ్చేసింది. అయితే.. అధికారిక అనుమతులు లేవు. తాడేపల్లి వాసులకు తాగు నీటిని అందించాల్సిన ప్రాంతాన్ని పార్టీ కార్యాలయం కోసం అప్పటి అధినేత కబ్జా చేసారని టీడీపీ ఆగ్రహం వ్యక్తం చేసిన తరుణంలో.. ప్రభుత్వం మారడంతో వైసీపీ యత్నానికి బ్రేక్ పడింది. ఇప్పుడు ఈ రెండు ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని, వైసీపీ కబ్జా నుంచి ఏపీ ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటోందని అధికారులు చెబుతున్నారు.

## పులివెందులలో జగన్ నివాసం వద్ద ఉద్రిక్తత.. కిటికీ అద్దాలు ధ్వంసం

(మొదటి పేజీ తరువాయి)

పాటు తాడేపల్లిలో ఉండి.. ఇప్పుడు పులివెందులకు రావడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ముకుమ్మడిగా జగన్ ఇంట్లోకి చొరబడి కిటికీ అద్దాలు ధ్వంసం చేశారు. జగన్ కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.
ఒక్కసారిగా ఈ ఘటన జరగడంతో అటు పోలీసులు సైతం కట్టడి చేయలేకపోయారు. ఈ ఊహించని పరిణామంతో అటు పార్టీ శ్రేణులు సైతం అవాక్కయ్యారు. ఎంత సర్ది చెప్పినా పార్టీ కార్యకర్తలు వినలేదు. ఇప్పటికైనా జగన్ పులివెందులలో అందుబాటులో ఉండాలని సూచించారు.

## అతిసార తో మహిళ మృతి.. 36 కేసులు నమోదు



**కాకినాడ ( జర్నలిస్ట్ ఫైల్ ):** కాకినాడ జిల్లా సామర్లకోట మండలం వేట్లపాలెం గ్రామం శివారు ప్రాంతమైన జొన్నలదొడ్డిలో డయేరియా (అతిసార) ప్రబలింది. దీంతో గ్రామానికి చెందిన కొమ్మోజు సత్యవేణి (43) ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందింది. ఈ అతిసారతో ప్రభలడంతో ఇప్పటి వరకూ 36 మంది ప్రజలు ఆసుపత్రి పాలయ్యారు. పరిస్థితి విషమించడంతో శనివారం గ్రామంలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. నరసింహ నాయక్, డిఎల్పివో టి అన్నామణి, జనసేన జిల్లా అధ్యక్షులు తుమ్మల రామస్వామి (బాబు), డిప్యుటీ డిఈవో తదితరులు గ్రామంలో పర్యటించి అతిసార ప్రభాలడానికి గల కారణాలను ఆరాతీశారు. ప్రజలకు వైద్య సేవలు, గ్రామలో ప్రత్యేక పారిశుధ్య చర్యలను ముమ్మరం చేశారు. ఇంటింటికి ప్రత్యేక వైద్య మృందలను పంపి ప్రజల ఆరోగ్య పరిస్థితులను నమోదు చేసుకునే కార్యక్రమం చేపట్టారు.

**డయేరియా అదుపులోనే ఉంది : జిల్లా వైద్య శాఖాధికారి**

వేట్లపాలెం గ్రామంలో డయేరియా పరిస్థితి కంట్రోల్‌లోనే ఉన్నదని జిల్లా వైద్య శాఖధికారి డా. నరసింహ నాయక్ చెప్పారు. ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. సాధారణంగా వర్షాకాలంలో నీటి కాలుష్యము కారణంగా ప్రజలు వాంతులు, విరోచనాలు వంటి బలహీనతలకు లోనయ్యే అవకాశలున్నాయన్నారు. ప్రస్తుత పరిస్థితికి కారణాలు తెలుసు కునేందుకు గ్రామంలో త్రాగునీటి సాంపిళ్ళు తీసుకున్నామన్నారు. అవి పరీక్షల నిమిత్తం పంపినందున రిపోర్టులు వస్తే కారణాలు తెలుస్తాయన్నారు. ఇంకా గ్రామంలో ప్రత్యేక బృందలతో ఇంటింటా సర్వే జరుపుతూ ప్రజల ఆరోగ్య స్థితిగతులు తెలుసుకుంటున్నట్టు చెప్పారు. 24 గంటలు ప్రత్యేక వైద్య బృందాలను అందుబాటులో ఉంచి ప్రజలకు సేవలు అందిస్తున్నట్టు చెప్పారు. ఎవరికైనా వాంతులు, విరోచనాలు అవుతున్నా, కడుపునొప్పిగా ఉన్నా వెంటనే పిహెచ్సీ కి రావాలన్నారు. అలాగే ప్రజలు కాచి చల్లార్చిన నీటిని మాత్రమే త్రాగాలని, ఆహార పదార్దాలు వేడిగా ఉండగా భూజించాలని, నీటిని నిల్వ ఉంచకుండా చూసుకోవాలని, నిల్వ పదార్దాలు తినవద్దని డిఎంహెచ్వో సూచించారు. డయేరియాతో మతిచెందిన మహిళ షుగర్ వ్యాది తో ఉన్నందున బలహీనతకులోనై మృతిచెందినట్టు చెప్పారు. ప్రస్తుతం చికిత్స పొందు తున్న వారి ఆరోగ్యం బాగానే ఉందని ప్రజలు ఆందోళనకు గురి కావద్దని ఆయన తెలిపారు. ఎంపీడీవో శ్యాంసుందర్, ఈవో పీ ఆర్డీ కర్రీ హరికృష్ణ సత్యారెడ్డి, సామర్లకోట ఎంపీపీ బొబ్బరాడ సత్తిబాబు, ఉప సర్పంచి గోలి శ్రీరామ్, టిడిపి నాయకులు గుమ్మళ్ళ రామకృష్ణ తదితరులు గ్రామంలో ప్రజలకు అందుబాటులో ఉన్నారు.

## డయేరియాతో మరో ఇద్దరు మృతి

**ఎన్టీఆర్ జిల్లా ( జర్నలిస్ట్ ఫైల్ ):** ఎన్టీఆర్ జిల్లాలో తాజాగా డయేరియాతో మరో ఇద్దరు మృతి చెందారు. వత్సవాయి మండలంలోని వేదాద్రి, చిల్లకల్లు గ్రామాలకు చెందిన వారిగా గుర్తించారు. వేదాద్రి గ్రామానికి చెందిన పసుమర్తి సత్యవతి (70) తన కుమార్తెను చూడటానికి వత్సవాయి మండలం మక్కపేట గ్రామానికి వెళ్ళింది. గత రెండు రోజుల నుండి వాంతులు, విరోచనాలు కావడంతో సత్యవతిని విజయవాడ జిజిహెచ్ కి తరలించారు. చికిత్స పొందుతూ ఆమె శనివారం మృతి చెందింది. చిలకల్లు గ్రామానికి చెందిన తోటపల్లి వెంకటేశ్వర్లు (75) గురువారం వాంతులు విరోచనాలతో జగ్గయ్యపేట ఆస్పట్లకు తరలిస్తుండగా మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. వీరి మృతితో జగ్గయ్యపేట పట్టణం, మండలంలో మృతులు సంఖ్య 3కు చేరింది.

# తెలంగాణ వార్తలు

## మహిళల ఖాతాలో ప్రతి నెలా రూ.2,500 జమకు మార్గదర్శకాలు సిద్ధం..!

**హైదరాబాద్( జర్నలిస్ట్ ఫైల్ )** గతేడాది అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ వస్తోంది. ఇప్పటికే కొన్ని అమలు చేస్తుండగా మరికొన్నింటినీ అమలు చేసేందుకు ఆఫీసర్లు విధివిధానాలపై కసరత్తు చేస్తున్నారు. ఎలక్షన్ మేనిఫెస్టోలో మహిళలకు పెద్దఎత్తున ప్రాధాన్యత కల్పించారు. వీటిలో మహిళల ఖాతాలో ప్రతి నెలా రూ. 2,500 జమ చేస్తామని ప్రకటించారు. విశ్వసనీయమైన సమాచారం మేరకు ఈ స్కీంను జూలై నుంచి ప్రారంభించనున్నట్టు తెలిసింది. అతి త్వరలోనే దీనిపై అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉందని సమాచారం. మంత్రులు సీతక్క, పొన్నం ప్రభాకర్ త్వరలో ఈ స్కీమ్ ప్రారంభిస్తామని పలు సందర్భాల్లో పేర్కొన్న సంగతి విదితమే.



ఈ పథకం అమలుకు సంబంధించి అధికారులు ఇప్పటికే మార్గదర్శకాలను సిద్ధం చేశారు. రాష్ట్రంలో తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి మహిళా అకౌంట్లో నెలనెలా రూ. 2,500 జమ కానున్నాయి. ప్రభుత్వం నుంచి ఎలాంటి పెన్షన్లు పొందని కుటుంబాల్లోని మహిళలకు మాత్రమే నగదు అందేలా నిబంధనలు తీసుకొస్తున్నట్టు సమాచారం. ఈ స్కీమ్ ద్వారా లబ్ధి పొందాలనుకునే వారికి ప్రభుత్వం కొన్ని షరతులు పెట్టింది.

దరఖాస్తుదారు తెలంగాణ నివాసియై వుండాలి. తప్పనిసరిగా కుటుంబానికి స్త్రీ యాజమని అయి ఉండాలి. అలాగే బీపీఎల్ కుటుంబానికి చెందినవారై ఉండాలి. దరఖాస్తుదారు తప్పనిసరిగా వివాహం చేసుకోవాలి. ఒక కుటుంబం నుంచి ఒక మహిళ మాత్రమే పథకం ప్రయోజనాలను పొందే అవకాశం ఉంటుంది. దరఖాస్తుదారు కుటుంబం సంవత్సరానికి రెండు లక్షల కంటే తక్కువ కుటుంబ ఆదాయం కలిగి ఉండాలి. ప్రభుత్వ పథకాలకు రేషన్ కార్డులను ప్రామాణికంగా తీసుకుంటోంది. ఈ స్కీంపై సీఎం ఒక విధానపరమైన నిర్ణయం తీసుకోవడమే మిగిలి ఉంది. సమాజంలో మహిళకు సాధికారత, ప్రోత్సాహం అందించడమే 'మహాలక్ష్మి' పథకం లక్ష్యంగా ప్రభుత్వం భావిస్తోంది. స్త్రీని శక్తిమంతం చేయడమే కాకుండా వారిని ఆర్థికంగా స్వతంత్రులను చేయడం ద్వారా వారి జీవన నాణ్యతను మెరుగుపరుస్తాయనే ఉద్దేశంతో ఈ పథకాన్ని ప్రవేశపెట్టారు.

మహిళలపై ఆర్థిక భారాన్ని తగ్గించేందుకు, వారి జీవనశైలిని మెరుగుపరచుకోవడంతో పాటు ఆర్థిక స్థిరత్వాన్ని పొందడం, తద్వారా పేదరికాన్ని తగ్గించొచ్చనే ఆలోచనతో ఈ పథకానికి కాంగ్రెస్ సర్కారు అంకురార్పణ చేసింది.

## బసవతారకం ఆస్పత్రి సేవలకు రేవంత్ ప్రశంసలు



**హైదరాబాద్( జర్నలిస్ట్ ఫైల్ ) :** హైదరాబాద్ లోని బసవతారకం ఆస్పత్రి లక్షల మందికి సేవలు అందిస్తుందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లోని బంజారాహిల్స్‌లోని బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ ఆస్పత్రి 24 వ వార్షికోత్సవం కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి బసవతారకం కాన్సర్ హాస్పిటల్ మేనేజింగ్ ఛైర్మన్ నందమూరి బాలకృష్ణ, మాజీ ఎంపీ నామా నాగేశ్వర్ రావు అలాగే డా. నోరి దత్తాత్రేయుడు హాజరయ్యారు.

ఈ సందర్భంగా రేవంత్ మాట్లాడుతూ, నిస్వార్థంగా పేదలకు సేవలు అందించేందుకు ఈ ఆస్పత్రిని నిర్మించారని, బసవతారకం క్యాన్సర్ ఆస్పత్రిని దేశంలోనే ఆదర్శవంతంగా తీర్చిదిద్దారని కొనియాడారు. ఏపీ సీఎం చంద్రబాబుతో అభివృద్ధిలో పోటీ పడే అవకాశం వచ్చిందని సీఎం రేవంత్ అన్నారు. ఆయన 18 గంటలు పనిచేసి.. నేను 12 గంటలు పనిచేస్తే సరిపోదన్నారు. తెలంగాణలోని రాష్ట్ర మంత్రులు, అధికారులు సైతం 18 గంటలు పనిచేయాల్సిందేనని వెల్లడించారు. అభివృద్ధిలో తెలుగు రాష్ట్రాలు పోటీ పడాలని, ప్రపంచానికి ఆదర్శంగా నిలవాలన్నారు. అదే విధంగా హెల్త్ టూరిజం హబ్ ఏర్పాటు చేయాలని చూస్తున్నట్లు రేవంత్ రెడ్డి తెలిపారు.

హిందూపూర్ ఎంఎల్ఏ, బసవతారకం ఇండో అమెరికన్ కాన్సర్ హాస్పిటల్ ఛైర్మెన్ బాలకృష్ణ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి అందరికి ఆదర్శమని, .ఆయన ఈ వేడుకకు రావడం ఎంతో ఆనందంగా వుందిని అన్నారు. .స్వర్గీయ నందమూరి తారక రామారావు గారు ఎంతో దూర దృష్టి కలిగిన వ్యక్తి.. మంచి ఆలోచన తో ఈ హాస్పిటల్ నిర్మించారు. ఆనాడు బండలతో నిండి వున్న ఈ స్థలంలో బసవతారకం ఆస్పత్రి కట్టారు. ఇప్పటికి మంచి సేవలు అందుతున్నాయి.

భారత మాజీ ప్రధాని దివంగత అటల్ బిహారి వాజ్ పేయి గారు అప్పట్లోనే ఈ హాస్పిటల్ కోసం 6 కోట్లు మంజూరు చేసి హాస్పిటల్ బలోపేతానికి దోహదపడ్డారు.. ఇటువంటి గొప్ప హాస్పిటల్ కి ఛైర్మన్ గా పని చేయడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నాను. ఆంధ్ర రాష్ట్రం ఎమ్మెల్యే గా హిందూపురం ప్రభుత్వ హాస్పిటల్ ని తీర్చి దిద్ది కార్పోరేట్ తరహా వైద్యం అందిస్తున్నాం.. అలాగే ఆంధ్ర ప్రదేశ్ లో కూడా త్వరలో బసవతారకం కాన్సర్ హాస్పిటల్ ప్రారంభించనున్నాం.. ఇప్పటికే ఆంధ్ర రాష్ట్రంలో గతంలోనే చంద్రబాబు గారు స్థలం కేటాయించారు.. అలాగే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సహకారం ఎల్లవేళలా ఉండాలని కోరుకుంటున్నట్లు బాలయ్య తెలిపారు.

## ఎంపీ ధర్మపురి అరవింద్ క్యాంపు కార్యాలయం ముట్టడి..



**నిజామాబాద్ ( జర్నలిస్ట్ ఫైల్ ):** నీట్ పరీక్షను రద్దు చేయాలని విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. శనివారం నిజామాబాద్ నగరంలోని న్యూ ఎన్జీవోస్ కాలనీలో గల ఎంపీ ధర్మపురి కార్యాలయాన్ని విద్యార్థి సంఘాలు ముట్టడించాయి. కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన చేయడంతో స్వల్ప ఉద్రిక్తత ఏర్పడింది. పోలీసులు అక్కడికి చేరుకుని విద్యార్థి సంఘాల నాయకులను అరెస్టు చేసి స్టేషన్ కి తరలించారు. కేంద్ర ప్రభుత్వం నీట్ పరీక్ష ను వెంటనే రద్దు చేయాలని విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. లేదంటే దేశ వ్యాప్తంగా ఆందోళన తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.

## హైదరాబాద్‌లో కలకలం .. స్నాచింగ్ ముఠాపై కాల్పులు

**హైదరాబాద్( జర్నలిస్ట్ ఫైల్ ):** నగరంలో ఒకవైపు హత్యలు, ఆత్మహత్యలు మరోవైపు స్నాచింగ్ ముఠాలు పోలీసులకు సవాల్ విసురుతున్నారు. వరుస హత్యలతో భాగ్యనగరం అట్టడుకుతుంటే మరోవైపు దొంగల ముఠా హడలెత్తిస్తున్నారు. కాగా గత రాత్రి దొంగల ముఠాను పట్టుకునేందుకు పోలీసులు కాల్పులు జరిపారు. ఈ ఘటనే హైదరాబాద్ లోని చిలకలగూడ ప్రాంతంలో చోటుచేసుకుంది.

శుక్రవారం అర్ధరాత్రి 2 గంటల సమయంలో అంటి డేకాయిట్ టీం సభ్యుడు మెట్టుగూడా ప్రాంతంలో సర్ప్రైజ్ ఆపరేషన్ లో భాగంగా ఫుట్ పాత్ పై కాపు కాశారు. అయితే అక్కడకు ముగ్గురు దుండగులు వచ్చారు. కాపు కాసిన వ్యక్తి నుంచి సెల్ ఫోన్ దొంగలించడానికి ప్రయత్నం చేశారు.. ఆలాగే వారిని పట్టుకునే ప్రయత్నం చేశాడు. ఆ వ్యక్తి అరుపులకు కొద్ది దూరంలో ఉన్న అంటి డేకాయిట్ టీం అలర్ట్ అయ్యింది. ముగ్గురు దుండగులను పట్టుకునేందుకు తీవ్రంగా ప్రయత్నించింది. దీంతో అంటి డేకాయిట్ టీంకు నలుగురి మధ్య తోపులాట జరిగింది. దీంతో సెల్ ఫోన్ దొంగలను బెదిరించడానికి డేకాయిట్ టీమ్ సభ్యుడు ఒకరు రివాల్వర్ బయటకు తీశాడు. అలాగే ఫైరింగ్ కూడా చేశాడు.. అయితే వీరి మధ్య తోపులాటలో గన్ మిస్ ఫైర్ అయ్యిందని పోలీసులు చెబుతున్నారు.

ఎవరికి ఎటువంటి హానీ కాలేదు. దీంతో దుండగలు భయంతో అక్కడి నుంచి పరార్ అయ్యారు. అయితే వారిని వెంబడించిన పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కేసు నమోదు చేసుకున్న దర్యాప్తు చేస్తున్నారు.

## కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఇంటి వద్ద హైటెన్షన్



**హైదరాబాద్( జర్నలిస్ట్ ఫైల్ ) :** కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఇంటి వద్ద ఉద్రిక్త వాతావరణం నెలకొంది. నీట్ పరీక్షను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ కాచిగూడలోని ఆయన ఇంటిని విద్యార్థి సంఘాల నేతల ముట్టడించారు. ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ ఆధ్వర్యంలో ఎన్ఎస్‌యూఐ, ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్, పీడీఎస్‌యూ, డీవైఎఫ్ఐ, ఏఐవైఎఫ్, పీవైఎల్ విద్యార్థి సంఘాల నాయకులు ఇయన ఇంటిలోకి చొచ్చుకెళ్లేందుకు యత్నించారు. దీంతో పోలీసులు వారిని అడ్డుకున్నారు.

ఈ క్రమంలో పోలీసులు విద్యార్థులకు మధ్య తోపులాట చోటుచేసుకుంది. పరిస్థితి అదుపుతప్పుతుండటంతో ఎమ్మెల్సీ వెంకట్‌తో పాటు విద్యార్థి సంఘాల నాయకులను అరెస్టు చేశారు. వారిని నల్లకుంట పోలీస్ స్టేషన్‌కు తరలించారు. నీట్ సమస్యపై కేంద్ర మంత్రిని కలిసేందుకు అపాయింట్‌మెంట్ కోరామని, అయినా ఆయన ఇవ్వకపోవడంతో ఇంటిని ముట్టడించామని విద్యార్థి సంఘాల నాయకులు తెలిపారు.

## సింగరేణి పై రేవంత్ - కెటిఆర్ ల మధ్య మాటల తూటాలు





**హైదరాబాద్(జర్నలిస్ట్ ఫైల్):** సింగరేణిలో బొగ్గు గనుల వేలంపై అధికార, ప్రతిపక్షాల మధ్య మాటల తూటాలే కాదు.. ట్వీట్ల వార్ కొనసాగుతోంది.. సోషల్ మీడియా ఎక్స్ వేదికగా సీఎం రేవంత్‌రెడ్డిపై ప్రశ్నల వర్షం కురిపించారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. పీసీసీ అధ్యక్షుడిగా 2021లో బొగ్గు గనుల వేలాన్ని నిలిపివేయాలని, 4 బ్లాక్‌లను సింగరేణికి బదిలీ చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన విషయాన్ని గుర్తుంచుకోవాలంటూ నాటి రేవంత్ రెడ్డి చేసిన ట్వీట్‌ను రీట్వీట్ చేశారు కేటీఆర్. అప్పుడు వేలాన్ని వ్యతిరేకించి, ఇప్పుడు ముఖ్యమంత్రి అయ్యాక వేలం పాట కోసం డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్కను పంపించడం ఏంటని ప్రశ్నించారు. మీలో మార్పుకు గల కారణాలు చెప్పాలని ఎక్స్ వేదికగా నిలదీశారు.

ఇక కేటీఆర్ ట్వీట్‌ను రేవంత్ రెడ్డి రీట్వీట్ చేస్తూ పాయింట్ టూ పాయింట్ రిప్లై ఇచ్చారు. తెలంగాణ సంస్థల ప్రైవేటీకరణను, తెలంగాణ ప్రజల వాటాల విక్రయానికి కేంద్రం పూనుకున్నా, కేసీఆర్ ప్రభుత్వం ప్రయత్నించినా, కాంగ్రెస్ నాయకులు, పార్టీ శ్రేణులు అడుగడుగునా వ్యతిరేకించారని వెల్లడించారు. కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడే కేంద్రం సింగరేణి గనులను తొలిసారి వేలం వేసిందని, రెండు ప్రైవేటు కంపెనీలకు అప్పగించిందని అన్నారు. అప్పుడే అరబిందో, అవంతిక కంపెనీలకు కట్టబెట్టిందని చెప్పారు. అప్పుడు బీఆర్ఎస్ ఎందుకు మాట్లాడలేదు..? అని కేటీఆర్‌ను ప్రశ్నించారు.

సింగరేణి గనులను ప్రైవేటీకరించడం, వేలం వేయడాన్ని డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క అప్పుడే వ్యతిరేకించారని తెలిపారు. అవంతిక, అరబిందో కంపెనీలకు అప్పగించిన బొగ్గు బ్లాకులను రద్దు చేసి తిరిగి ఇవ్వాలని డిమాండ్ చేశారని వెల్లడించారు. ఈ మేరకు భట్టి విక్రమార్క రాసిన లేఖను జత చేశారు. తెలంగాణ ప్రజల ప్రయోజనాలు, ఆస్తులు, హక్కులను కాపాడేది కాంగ్రెస్ పార్టీ ఒకటేనన్నారు. తెలంగాణ భవిష్యత్తు కాంగ్రెస్‌తోనే సురక్షితం. మన బొగ్గు.. మన హక్కును కాపాడి తీరుతాం అంటూ ఎక్స్ వేదికగా కేటీఆర్‌కు రిప్లై ఇచ్చారు సీఎం రేవంత్ రెడ్డి.

## ఓడిపోయామనే బాధలో ఉన్నాం కానీ...: పార్టీ మార్పుపై స్పందించిన ఎర్రబెల్లి



**హైదరాబాద్( జర్నలిస్ట్ ఫైల్ ) :** తాను పార్టీ మారబోతున్నట్లుగా జరుగుతున్న ప్రచారంపై మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకరరావు స్పందించారు. శనివారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ... తాను పార్టీ మారుతున్నట్లుగా ప్రచారం జరుగుతోందని... అందులో ఎలాంటి వాస్తవం లేదన్నారు. ఎన్నికల్లో పార్టీ ఓడిందనే బాధ ఉందని... కానీ పార్టీ మారే ఆలోచన లేదన్నారు. కొంతమంది తనపై దుష్ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. తాను తన నియోజకవర్గంలో ఓటమిపై సమీక్షలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కేసీఆర్‌ను మరోసారి ముఖ్యమంత్రిని చేయాలనేదే తన ధ్యేయమన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో... ఆ తర్వాత పార్లమెంట్ ఎన్నికల్లో ఓడిపోయామనే బాధతో ఉన్నామన్నారు. తాను జీవితంలో ఇక పార్టీ మారే ఆలోచన లేదని తెలిపారు.

## లాభసాటి లేని మద్దతు ధరల్ని ప్రకటిస్తూ.. రైతుల్ని అపహాస్యం చేస్తున్న మోడీ ప్రభుత్వం



**న్యూఢిల్లీ :** పండించిన పంటకు మద్దతు ధర కోసం రైతులు దేశ రాజధానిలో ఏడాదికి పైగా నిరసనలు చేసిన సంగతి తెలిసిందే. వరుసగా మూడోసారి మోడీ ప్రధాని అయిన తర్వాత 14 పంటలకు మద్దతు ధరను పెంచుతున్నట్లు రెండు రోజుల క్రితం కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ఈ నేపథ్యంలో మోడీ ప్రభుత్వం.. వరికి పెంచిన మద్దతు ధర పెంపు రైతులకు ఏమాత్రం ఉపయోగకరంగా లేదని రైతు సంఘాలు ఆందోళన వ్యక్తం చేశాయి. మరోసారి కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్‌కెఎం) ఆందోళనలకు పిలుపుఇవ్వనుంది. ఈ ఆందోళన కార్యక్రమాలను రూపొందించేందుకు జులై 10న ఢిల్లీలో ఎస్‌కెఎం జనరల్‌బాడీ సమావేశం నిర్వహించనుంది. ఈ సందర్భంగా ఎస్‌కెఎం నాయకులు శనివారం మీడియాతో మాట్లాడుతూ.. 'మోడీ ప్రభుత్వం లాభసాటిగా లేని మద్దతు ధరలు ప్రకటిస్తూ రైతులను అపహాస్యం చేస్తోంది' అని విమర్శించారు

## బీజేపీ రాజ్యసభా పక్ష నేతగా నడ్డా !



**ఢిల్లీ :** కేంద్రమంత్రి జేపీ నడ్డా రాజ్యసభా పక్షనేతగా బాధ్యతలు చేపట్టే అవకాశం ఉందని సమాచారం. ప్రస్తుతం నడ్డా బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా వ్యవహరిస్తు న్నారు. ఆయన పదవీ కాలం ఈ నెలతో ముగుస్తుండడంతో.. ఏడాది చివర్లో జరగనున్న నాలుగు రాష్ట్రాల ఎన్నికలు పూర్తయ్యే వరకూ పార్టీ అధ్యక్షుడిగా కొనసాగాలని అధి ష్ఠానం కోరినట్లుగా తెలుస్తోంది. అన్నిరాష్ట్రాల్లో సంస్థాగత ఎన్నికలు 50 శాతం పూర్తయిన తర్వాతే కొత్త జాతీయ అధ్యక్షుడిని ఎన్నుకుంటారని పార్టీ వర్గాలు చెప్పాయి. డిసెంబర్-జనవరిలో ఈ ప్రక్రియ పూర్తయ్యే అవకాశం ఉంది. 2019 లోక్‌సభ ఎన్నికల సమయంలో బీజేపీ అధ్యక్షుడిగా ఉన్న అమిత్ షా కేంద్ర హోంశాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టారు. తాజాగా ఆయన కేంద్ర మంత్రివర్గంలో చేరారు

## కల్లాకురిచి కల్తీసారా ఘటన.. 53 పెరిగిన మృతుల సంఖ్య




**చెన్నై :** తమిళనాడులోని కల్లాకురిచి విషాద ఘటనలో మృతుల సంఖ్య 53కి పెరిగిందని శనివారం అధికారులు తెలిపారు. కల్లాకురిచి జిల్లా కలెక్టర్ ఎం.ఎస్ ప్రశాంత్ మీడియాతో మాట్లాడుతూ.. 'కల్తీసారా ఘటనలో మొత్తం 193 మంది అస్వస్థతకు గురయ్యారు. వీరిలో 140 మంది క్షేమంగా ఉన్నారు. 53 మంది చనిపోయారు. ఇక ఈ ఘటనకు సంబంధించిన కేసులో ఏడుగురిని పోలీసులు అరెస్టు చేశారు. ఈ కేసును సిబిఐ.. తమిళనాడు సిఐడి శాఖకు అప్పగించింది. రోగులకు వైద్యులు మెరుగైన చికిత్సనందిస్తున్నారు. వివిధ మెడికల్ కాలేజీల నుంచి 56 మంది డాక్టర్లు రోగులకు చికిత్స అందిస్తున్నారు. శ్వాసకోశ సమస్యలతో బాధపడుతున్న చాలామంది రోగులు కూడా క్రమంగా కోలుకుంటున్నారు.' అని ప్రశాంత్ అన్నారు. కాగా, కల్తీసారా ఘటనపై తమిళనాడు సిఎం ఎం.కె. స్టాలిన్ సీరియస్ అయ్యారు. పలువురు అధికారులపై ఆయన బదిలీ వేటు వేశారు. అలాగే తమిళనాడు అసెంబ్లీ సమావేశంలో స్టాలిన్ మాట్లాడుతూ.. 'కల్లారిచి దుర్ఘటనలో తల్లిదండ్రుల్లో ఒకరిని లేదా ఇద్దరిని కోల్పోయిన పిల్లల, విద్య, హాస్టల్ ఖర్చులను రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తుంది' అని ఆయన అన్నారు. అయితే ఈ ఘటనపై అసెంబ్లీ చర్చ జరపాలని అన్నాడిఎంకె సభ్యులు నినాదాలు చేయడంలో అసెంబ్లీలో గందరగోళం నెలకొంది

## బిభవ్ కుమార్ జ్యుడిషియల్ కస్టడీ పొడిగించిన కోర్టు



**న్యూఢిల్లీ :** ఆప్ రాజ్యసభ సభ్యురాలు స్వాతి మలివాల్‌పై దాడి కేసులో ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ వ్యక్తిగత సహాయకుడు బిభవ్ కుమార్ జ్యుడిషియల్ కస్టడీని తీస్ హజారీ కోర్టు మరోసారి పొడిగించింది. అతడి జ్యుడిషియల్ కస్టడీ జులై 6వ తేదీ వరకు పొడిగిస్తున్నట్లు కోర్టు స్పష్టం చేసింది. శనివారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా తీస్ హజారీ కోర్టు ఎదుట బిభవ్ కుమార్‌ను పోలీసులు హాజరుపరిచారు. ఈ నేపథ్యంలో తీస్ హజారీ కోర్టు ఈ నిర్ణయం తీసుకుంది.

మే 13వ తేదీ ఢిల్లీ సీఎం కేజ్రీవాల్ నివాసంలో ఎంపీ స్వాతి మలివాల్‌పై బిభవ్ కుమార్ దాడి చేశారు. అనంతరం అతడిపై పోలీసులకు ఆమె ఫిర్యాదు చేసింది. మే 16వ తేదీన బిభవ్ కుమార్‌పై పోలీసులకు పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. ఆ తర్వాత మే 18న బిభవ్ కుమార్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. బిభవ్ కుమార్ బెయిల్ కోసం కోర్టులో దరఖాస్తు చేసుకున్నారు. అయితే ఎంపీ స్వాతి మలివాల్‌కు వచ్చిన బెదిరింపులను కోర్టు పరిగణనలోకి తీసుకుంది. ఆ క్రమంలో బిభవ్ కుమార్ బెయిల్ దరఖాస్తును తీస్ హజారీ కోర్టు కొట్టి వేసింది. ఇక సీఎం కేజ్రీవాల్ నివాసంలో తనపై జరిగిన దాడి గురించి ఇండియా కూటమి నేతలకు ఎంపీ స్వాతి మలివాల్ లేఖలు రాశారు. ఈ సందర్భంగా సొంత పార్టీలోని నేతలు తనపై చేస్తున్న దుష్ప్రచారన్ని వారికి వివరించిన విషయం విధితమే.

## పరీక్షల్లో పేపర్ లీకులు.. రూ.కోటి జరిమానా..పదేండ్ల జైలు

**ఢిల్లీ :** నీట్, యూజీసీ నెట్ పేపర్ లీకులపై దేశవ్యాప్తంగా తీవ్ర నిరసనలు వెల్లువెత్తిన నేపథ్యంలో, పరీక్షల్లో అక్రమాల కట్టడికి ఉద్దేశించిన చట్టాన్ని కేంద్రప్రభుత్వం నోటిఫై చేసింది. ప్రభుత్వ పరీక్షల (అక్రమాల నిరోధక) చట్టం-2024కి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నాలుగు నెలల కిందటే ఆమోదముద్ర వేయగా, కేంద్రం తాజాగా చట్ట నిబంధనలను నోటిఫై చేసింది. ఈ నెల 21 నుంచే ఈ చట్టం అమల్లోకి రానున్నది. దీని ప్రకారం పోటీ పరీక్షల్లో అక్రమాలు పాల్పడితే గరిష్ఠంగా పదేండ్ల వరకు జైలు శిక్ష విధిస్తారు. అలాగే రూ.కోటి వం-కు జరిమానా విధించే అవకాశం ఉన్నది. నెట్, యూజీసీ పేపర్ లీకుల నేపథ్యంలో ఈ చట్టాన్ని నోటిఫై చేయడం ప్రాధాన్యం సంతరించుకున్నది. ఈ చట్టాన్ని ఎప్పుడు అమలు చేస్తారని కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ని ప్రశ్నించిన మరుసటి రోజే దీనిపై నోటిఫికేషన్ వెలువడటం గమనార్హం. న్యాయశాఖ నిబంధనలు రూపొందిస్తున్నట్టు కేంద్ర మంత్రి పేర్కొన్నారు. పబ్లిక్ ఎగ్జామినేషన్స్ (ప్రివెన్షన్ ఆఫ్ అన్‌ఫెయిర్ మీన్స్) బిల్లు-2024ను లోక్‌సభ ఫిబ్రవరి 6న ఆమోదించగా, 9న రాజ్యసభ ఆమోదించింది. అదే నెల 12న రాష్ట్రపతి ఆమోదముద్ర వేశారు.

యూపీఎస్సీ, స్టాఫ్ సెలెక్షన్ కమిషన్, రైల్వేస్, బ్యాంకింగ్ రిక్రూట్‌మెంట్ ఎగ్జామ్స్, ఎన్టీఏ నిర్వహించే పరీక్షల్లో అక్రమాలను నిరోధించేందుకు ఈ చట్టాన్ని తీసుకొచ్చారు.

# జాతీయ వార్తలు

## బీహార్‌లో కూలిన మరో వంతెన



**బీహార్ :** బీహార్‌లో మరో వంతెన కూలిపోయింది. సివాన్‌లోని దారుండా బ్లాక్‌లోని రామ్‌గర్హాలోని గండక్ కాలువపై నిర్మించిన వంతెన కూలిపోయినట్లు అక్కడి అధికారులు తెలిపారు. అరారియాలో ఓ వంతెన కూలిపోయిన ఘటన మరువక ముందే మరో వంతెన కూలిపోవడం స్థానికుల్లో కలకలం రేపుతోంది. పాతేడీ బజార్- దరౌండా బ్లాక్‌లను కలిపే ఈ వంతెన కూలిపోవడంతో స్థానికులు పలు ఇబ్బందులు పడుతున్నారు. కొద్ది రోజుల క్రితమే అరారియాలో ఓ వంతెన కూలిపోయింది. ఆ వంతెన నిర్మాణానికి దాదాపు రూ. 12 కోట్లు ఖర్చు చేశారు. తాజాగా సివాన్‌లోని కాలువకు వంతెనకు ఒకే పిల్లర్ ఉండగా అది కూడా కొట్టుకుపోవడంతో వంతెన కూలిపోయింది. ఈ ఘటనపై అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## చెన్నై నగరంలో పశువుల పెంపకంపై నిషేధం.

● కొత్త చట్టం కోసం ప్రభుత్వానికి కార్పొరేషన్ లేఖ

**చెన్నై:** రాజధాని నగరం చెన్నైలో పశువుల పెంపకంపై నిషేధం అమలు చేసేలా కొత్త చట్టం రూపొందించాలని కోరుతూ గ్రేటర్ చెన్నై కార్పొరేషన్ అధికారులు రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ రాశారు. ఇటీవల కాలంలో తిరువొత్తియూరు తదితర ప్రాంతాల్లో గేదెలు, ఎద్దులు, రహదారిపై వెళ్తున్న పాదచారులను ఢీకొట్టి గాయపరిచాయి. తిరువొత్తియూరులో ఓ బర్రె మహిళను కొమ్ములతో పొడిచి ఆమెను 50 అడుగుల దూరం వరకూ లాక్కెళ్ళి పడేసింది. ఆ సంఘనటలో మహిళకు బలమైన గాయాలు తగిలాయి. ఆమెను కాపాడేందుకు ప్రయత్నించిన వ్యక్తిని కూడా ఆ బర్రె వెంటాడి కొమ్ములతో ఢీకొని గాయపరిచింది.

ట్రిప్లికేన్‌లో ఓ పశువు ఢీకొనడంతో వృద్ధుడు ప్రాణాలు కోల్పోయాడు. ఇలాంటి సంఘటనలు నగరంలో పదే పదే పునరావృతం అవుతుండటంతో పశువుల పెంపకంపై నిషేధం విధించడం మినహా మరో గత్యంతరం లేదని కార్పొరేషన్ అధికారులు చెబుతున్నారు. ఈ మేరకు నగరంలో పశువుల పెంపకంపై నిషేధం అమలు చేసేలా కొత్త చట్టాన్ని రూపొందించాలని కార్పొరేషన్ అధికారులు ప్రభుత్వానికి శుక్రవారం లేఖ రాశారు.

## ఎంఈఓ కార్యాలయాలకు మెయింటెనెన్స్ గ్రాంట్ విడుదల చేయాలి

● మానవ వనరుల అభివృద్ధి శాఖా మంత్రి నారా లోకేష్ కు ఎంఈవో-1అసోసియేషన్ విజ్ఞప్తి

**అమరావతి ( జర్నలిస్ట్ ఫైల్ ) :** మండల విద్యాశాఖ కార్యాలయాల నిర్వహణ గ్రాంట్ (ఎంఆర్సీ గ్రాంట్) ను విడుదల చేయాలని మండల విద్యాశాఖ అధికారులు-1 అసోసియేషన్ ఏపీ రాష్ట్ర అధ్యక్షులు సామల సింహాచలం,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి రవి నాయక్ లు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు మానవ వనరుల అభివృద్ధి శాఖామంత్రి నారా లోకేష్ కు లేఖ ద్వారా ప్రాతినిధ్యం చేసినట్లు రాష్ట్ర అధ్యక్షుడు సామల సింహాచలం తెలిపారు.

మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రిగా నారా లోకేష్ పదవీ బాధ్యతలు స్వీకరించడం పట్ల ఎంఈవో-1 అసోసియేషన్ హర్షం వ్యక్తం చేస్తోందన్నారు. ఎంఈఓ కార్యాలయాల నిర్వహణకు ప్రతి ఏడాది ఎంఆర్సీ గ్రాంట్ సమగ్ర శిక్ష ద్వారా మంజూరు చేస్తారని, అయితే గత విద్యా సంవత్సరం 2023-24 నుండి నిర్వహణ గ్రాంట్స్ విడుదల చేయకపోవడంతో ఎంఈఓలు ఆర్థిక భారంతో ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. ఆఫీసు నిర్వహణకు సంబంధించిన విద్యుత్ ఛార్జీలు, ఇంటర్నెట్ చార్జీలు, స్టేషనరీ ఖర్చులతో పాటు వివిధ విద్యా కార్యక్రమాల నిర్వహణకు ఎంఈఓ లు స్వంత డబ్బులను వెచ్చించాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. కావున ఈ సమస్య ను విద్యామంత్రి దృష్టికి లేఖ ద్వారా ప్రాతినిధ్యం చేశామన్నారు. విద్యావంతులైన,సమర్ధత కలిగిన నారా లోకేష్ ఆధ్వర్యంలో రాష్ట్ర విద్యా రంగం మరింత ప్రగతి పథంలో పయనిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. త్వరలోనే మంత్రిని కలిసి తమ సమస్యలను విన్నవించడం జరుగుతుందని రాష్ట్ర అధ్యక్షుడు సామల సింహాచలం తెలిపారు.

## మీరైనా న్యాయం చేయండి సారూ



**అమరావతి ( జర్నలిస్ట్ ఫైల్ ) :** గత అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఆయుష్ డిస్పెన్సరీలు మూసివేసిన కారణంగా రోడున్నపడ్డ మంది ఆయుష్ పారా మెడికల్ ఉద్యోగులను తిరిగి విధుల్లోకి తీసుకునే ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని కోరుతూ టీడీపీ కేంద్ర కార్యాలయంలో మాజీ ఎమ్మెల్సీ టీడీ జనార్ధన్ కు వినతిపత్రం అందించిన ఆయుష్ పారామెడికల్ ఆసోసియేషన్ నేతలు.

## బీచ్‌లో ఘోర విషాదం.. నలుగురు విద్యార్థులు మృతి



**బాపట్ల (జర్నలిస్ట్ ఫైల్):** బాపట్ల జిల్లాలోని వేటపాలెం రామాపురం బీచ్‌లో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. సరదాగ ఈతకు వెళ్లిన ఆరుగురు విద్యార్థుల గల్లంతు అవగా నలుగురు విద్యార్థులు మృతి చెందారు. మరో ఇద్దరి ఆచూకీ కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. వారిద్దరూ కూడా మరణించినట్లు మత్యకారులు చెబుతుండగా.. మృతదేహాల కోసం గాలిస్తున్నట్లు సహాయక సిబ్బంది వెల్లడించింది. మృతులను నితిన్, కిషోర్, తేజ, అమలరాజ్‌గా గుర్తించారు.

ఈ మేరకు స్థానికులు వివరాల ప్రకారం.. అలల తాకిడికి ఒక్కసారిగా నలుగురు విద్యార్థులు కొట్టుకుపోయినట్లు తెలిపారు. సహాయం కోసం కేకలు వేసిన ఉపయోగం లేకపోయిందని, వారిని ఏలూరు నుంచి వచ్చిన 11 మంది విద్యార్థులుగా గుర్తించారు. వారితోపాటు వచ్చిన స్నేహితులు శోకసంద్రంలో మునిగితేలారు. మృతుల బంధువులకు సమాచారం అందించి కేసు నమోదు చేసుకొని విచారిస్తున్నట్లు వేటపాలెం పోలీసులు తెలిపారు.

## మాజీ ఎంపీ ఎంవీవీ వెంచర్ క్లోజ్



**విశాఖపట్నం ( జర్నలిస్ట్ ఫైల్ ) :** విశాఖలో మాజీ ఎంపీ ఎంవివి సత్యనారాయణకి బిగ్‌షాక్ తగిలింది. ఎంవీవీ రియల్ఎస్టేట్ వెంచర్‌కి నోటీసులు ఇచ్చారు. వివి పీక్ వెంచర్‌కు స్టాప్ వర్క్ ఆర్డర్ ఇచ్చారు గ్రేటర్ విశాఖ కమిషనర్. ఆశీల్‌మెట్టు టైకూన్ కూడలి దగ్గర సీబీసీఎన్ సీ స్థలంలో వీవీ పీక్ వెంచ్ వేసిన ఎంవీవీ.. ఆ స్థలంలో ఉన్న రాళ్లను తొలగించేందుకు బ్లాస్టింగ్ చేశారు. దీంతో సమీప భవనాల పునాదులు దెబ్బ తింటున్నాయని స్థానికులు గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ కు ఫిర్యాదు చేశారు.

అయితే, గతంలో ఈ నిర్మాణాల కోసమే టైకూన్ జంక్షన్‌ను.. మూసివేశారని టీడీపీ, జనసేన ఆరోపణలు చేశారు. అప్పట్లో ఈ వ్యవహారంపై జనసేనాని పవన్ ఆందోళన చేశారు. వివాదాస్పద సీబీసీఎన్ సీ భూముల్లో నిర్మాణాలను అడ్డుకుంటాననీ.. ఎవరూ కొనొద్దంటూ గతంలో పవన్ వార్నింగ్ కూడా ఇచ్చారు. తాజాగా, గ్రేటర్ విశాఖ నోటీసులతో ఎంవీవీ రియల్ఎస్టేట్ వెంచర్ ఆసక్తికరంగా మారింది.

## అసెంబ్లీ నిరవధిక వాయిదా

**అమరావతి ( జర్నలిస్ట్ ఫైల్ ):** రెండు రోజుల పాటు జరిగిన 16వ శాసనసభ సమావేశాలు ముగిశాయి. తొలి రోజు సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, వైసీపీ అధినేత వైఎస్ జగన్ సహా ఇతర ఎమ్మెల్యేలతో ప్రొటెం స్పీకర్ గోరంట్ల బుచ్చయ్య చౌదరి ప్రమాణ స్వీకారం చేయించారు. రెండో రోజు స్పీకర్‌గా టీడీపీ ఎమ్మెల్యే చింతకాయల అయ్యన్న పాత్రుడు బాధ్యతలు స్వీకరించారు. అనంతరం టీడీపీ, బీజేపీ, జనసేన నేతలు ఏపీ సభాధ్యక్షులు గా ఎన్నికైన అయ్యన్నకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మధ్యాహ్నం ఏపీ అసెంబ్లీని నిరవధిక వాయిదా వేస్తున్నట్లు స్పీకర్ అయ్యన్న పాత్రుడు ప్రకటించారు. కాగా రెండో రోజు సమావేశాలకు వైసీపీ సభ్యులు దూరంగా ఉన్నారు.

# విద్యుత్ శాఖ ద్వారా మెరుగైన సేవలు

- 40,336 వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు మంజూరు దస్త్రంపై తొలి సంతకం
- ప్రభుత్వ కార్యాలయాలకు దశల వారీగా సోలార్ విద్యుత్ కనెక్షన్లకు రెండో సంతకం
- పియం సూర్యఘర్ పథకంలో ఇంటింటికి మూడు కిలోవాట్ల సోలార్ విద్యుత్ అందించే కార్యక్రమానికి మూడో సంతకం
- రాష్ట్రంలో విద్యుత్ డిమాండు సరఫరాపై ప్రత్యేక దృష్టి సారిస్తాం
- దేశంలోనే ఆదర్శవంతమైన విద్యుత్ శాఖగా ఎపిని తీర్చిదిద్దుతాం
- విద్యుత్ సంస్కరణలకు ఆద్యుడు సియం చంద్రబాబు ఆయన తీసుకువచ్చినన్ని సంస్కరణలు దేశంలో మరెవరూ తీసుకురాలేదు

● రాష్ట్ర ఇంధన శాఖామాత్యులు గొట్టిపాటి రవికుమార్



**అమరావతి ( జర్నలిస్ట్ ఫైల్ ) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కొత్తగా 40వేల 336 వ్యవసాయ విద్యుత్ కనక్షన్లు మంజూరు చేస్తూ రాష్ట్ర ఇంధన శాఖామాత్యులు గొట్టిపాటి రవికుమార్ దస్త్రంపై తొలి సంతకం చేశారు. ఈమేరకు శనివారం అమరావతి రాష్ట్ర సచివాలయంలో ఆయన వేద పండితుల ఆశీర్వచనాల మధ్య ఇంధనశాఖ మంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈసందర్భంగా 40వేల 336 కొత్త వ్యవసాయ విద్యుత్ కనక్షన్లు మంజూరు చేస్తూ దస్త్రంపై తొలి సంతకం చేశారు. అలాగే ప్రభుత్వ కార్యాలయాలకు దశలవారీగా సోలార్ విద్యుత్ కనెక్షన్ల మంజూరుకు సంబంధించిన దస్త్రంపై రెండో సంతకం చేశారు. అదే విధంగా ప్రధానమంత్రి సూర్యఘర్ పథకంలో ఇంటింటికి మూడు కిలోవాట్ల సోలార్ విద్యుత్ అందించే కార్యక్రమానికి సంబంధించిన దస్త్రంపై మూడో సంతకం చేశారు. అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడుతూ తనకు విద్యుత్ శాఖ మంత్రిగా అవకాశం కల్పించినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్టు పేర్కొన్నారు.

రాష్ట్రంలో ప్రజలకు మెరుగైన రీతిలో విద్యుత్ ను అందించేందుకు విద్యుత్ సరఫరా డిమాండులపై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందని స్పష్టం చేశారు. దేశంలో విద్యుత్ సంస్కరణలకు ఆద్యుడు చంద్రబాబు నాయుడని ఆయన తీసుకు వచ్చినన్ని విద్యుత్ సంస్కరణలు మరెవరూ తీసుకురాలేదని అన్నారు.

దేశంలోనే ఉత్తమ విద్యుత్ శాఖగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుత్ శాఖను తీర్చిదిద్దేందుకు అన్ని విధాలా ప్రయత్నం చేస్తానని విద్యుత్ శాఖామాత్యులు గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు. విద్యుత్ శాఖ అధికారులు,సిబ్బంది సమన్వయంతో పనిచేసి విద్యుత్ శాఖ ద్వారా ప్రజలకు మెరుగైన రీతిలో సేవలు అందించే విధంగా పనిచేయాలని మంత్రి రవికుమార్ ఆకాంక్షించారు. గత ప్రభుత్వం విద్యుత్ శాఖను నిర్వీర్యం చేయడమే గాక 9 సార్లు విద్యుత్ చార్జీలు పెంచి ప్రజలపై మోయలేని భారం మోపిందని ఆరోపించారు. ముఖ్యమంత్రి వర్యులతో చర్చించి అవసరాన్నిబట్టి విద్యుత్తు చార్జీల పెంపుదలపై నిర్ణయం తీసుకుంటామని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్,ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి,బాపట్ల ఎంపీ తెన్నేటి కృష్ణ ప్రసాద్,బాపట్ల ఎమ్మెల్యే వి.నరేంద్ర వర్మ,పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్,పలువురు ఇతర ప్రజాప్రతినిధులు, ఇంధనశాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆకస్మిక తనిఖీలతో హడలెత్తిస్తున్న బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత

- విజయవాడలో బీసీ సంక్షేమ వసతి గృహాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన మంత్రి
- విద్యార్థులతో కలిసి మంత్రి భోజనం
- విధ్యార్థుల గదులు, మరుగుదొడ్లు పరిశుభ్రంగా లేకపోవడంపై ఆగ్రహం
- విద్యార్థులకు అందించే భోజనం నాణ్యత లేకపోవడంతో పైనా ఆగ్రహం



**విజయవాడ (జర్నలిస్ట్ ఫైల్) :** విజయవాడలోని విద్యుత్ కాలనీలోని ప్రభుత్వ వెనుకబడిన తరగతుల బాలుర వసతి గృహాలను రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడి హాస్టల్లో అందిస్తున్న భోజనం,హాస్టల్లోని మౌలిక సదుపాయాల ఎలా ఉన్నాయో విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. హాస్టల్ పరిసరాలను భోజనశాల,వంట గదులను మంత్రి పరిశీలించారు. పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులను ఆదేశించారు. భోజనశాల, వంట గదులను ఆధునీకరించాల్సిన అవసరం ఉందని మంత్రి తెలిపారు.

అనంతరం విద్యార్థులతో కలిసి మంత్రి భోజనం చేశారు. ఆహార పదార్ధాల నాణ్యతపైని అరా తీశారు. విద్యార్థులు నిద్రించే రూములు, వారు ఉపయోగించే మరుగు దోడ్ల పరిశుభ్రంగా లేకపోవడంతో వార్డెన్ ను మంత్రి సవిత మందలించారు. ఆహార పదార్థాల నాణ్యత, పరిమాణంపై విద్యార్థులను నేరుగా ఆడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు అందించే భోజనం నాణ్యత లేకపోవడంతో పైనా ఆగ్రహం వ్యక్తం చేసారు. పద్ధతి మార్చుకోవాలని వార్డెన్ ను మంత్రి హెచ్చరించారు.

అనంతరం విద్యార్థులతో మంత్రి సవిత మాట్లాడుతూ అందరూ బాగా చదువుకుని ఉన్న స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. తదుపరి విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేశారు. వసతి గృహంలో ఏ సమస్య ఉన్న నేరుగా తనకు ఫోన్ చేయమని విద్యార్థులకు మంత్రి ఫోన్ నెంబర్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తోంది..

● మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్



విశాఖపట్నం ( జర్నలిస్ట్ ఫైల్ ) : తెలుగుదేశం పార్టీ నేతలు దమనకాండ, దాడులు చేస్తున్నారని ఆరోపించారు మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్. అహంకారంతో మాట్లాడుతున్న విషయాలు చూస్తున్నామన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

తాడేపల్లిలో వైసీపీ కార్యాలయం ఏ విధంగా నేలమట్టం చేశారో చూశామన్నారు. రాష్ట్రంలో అంబేద్కర్ రాజ్యాంగాన్ని పక్కన పెట్టి తెలుగుదేశం పార్టీ రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తోందన్నారు. ప్రభుత్వానికి ఆరు నెలల సమయం ఇద్దామని జగన్మోహన్ రెడ్డి అన్నారని అయితే అంతవరకు కూడా వీరు ఆగట్లేదని అన్నారు. వాగు పోరంబోకు స్థలంలో తెలుగుదేశం పార్టీ సెంట్రల్ కార్యాలయం నిర్మించారని.. గతంలో టీడీపీ కూడా అనేక చోట్ల ప్రభుత్వ భూములు పార్టీ కార్యాలయాలకు కేటాయించారన్నారు. 2016లో టీడీపీ ప్రభుత్వం తీసుకు వచ్చిన జీవో ప్రకారం తాము కూడా ఈ స్థలాలు కేటాయింపు చేశామన్నారు. తాము చట్ట పరంగా పోరాటం చేస్తామని.. ప్రభుత్వం నుంచి కేటాయించబడిన.. ఈ రోజు బుల్డోజర్ల ప్రభుత్వం విధ్వంసకాండ చేస్తున్నారని మండిపడ్డారు. తాడేపల్లిలో ఉన్న వైసీపీ పార్టీ కార్యాలయం రోజు వచ్చేటప్పుడు, వెళ్లేటప్పుడు చంద్రబాబు, లోకేష్ కు కనిపిస్తుందని అందుకే ఉద్దేశంతోనే కొట్టేశారని ఫైర్ అయ్యారు.

## మచిలీపట్నం వైసీపీ కార్యాలయం ఉండేనా ? కూలేనా ?



**(బాబు బహదూర్)(జర్నలిస్ట్ ఫైల్ ):** కృష్ణాజిల్లా మచిలీపట్నం పోలీస్ పేరేడ్ గ్రౌండ్ లో అధునాతన సదుపాయాలతో నిర్మాణం పూర్తి కావొచ్చిన వైసీసీ కార్యాలయం పరిస్థితి ప్రశ్నార్థకంగా మారింది. ఇక్కడి మున్సిపాలిటీలో మూజువాణి ఓటుతో పోలీసు గ్రౌండ్ లోని రెండు ఎకరాల స్థలంలో వైసీపీ జిల్లా కార్యాలయ నిర్మాణం చేపట్టారు. నిజానికి ఈ భూమి పోలీసు శాఖది. పోలీసు శాఖపై ఒత్తిడి తెచ్చి.. పురపాలక సంఘం పాలక మండలి అనుమతితో ఈ నిర్మాణం చేపట్టారు. ఈ భూమిపై నిజానికి పురపాలక సంఘానికి అధికారం లేదు. పైగా 99 తొమ్మిదేళ్ల లీజుకు ఇస్తూ పురపాలక సంఘం పాలక మండలి ఆమోదం తెలనటం అభ్యంతరకరమని అప్పట్లో టీడీపీ వాదించింది. కానీ అధికార బలంతో ఈ భూమిని వైసీపీ స్వాధీనం చేసుకుంది. ఇదే స్థలంలో ప్రజలకు ఉపయోగపడే రీతిలో భోగరాజు సీతారామయ్య స్మారక భవన నిర్మాణానికి యూనియన్ బ్యాంకు ముందుకు వస్తే భూమి ఇవ్వలేదు. ఈ కమర్షియల్ కాంప్లెక్స్ నిర్మాణానికి ఎంపీ బాలశౌరి కృషి చేశారు. కానీ బాలశౌరిపై వ్యతిరేకతతో అప్పటి ఎమ్మెల్యే పేర్నినాని అడ్డుకున్నారు. ఈ స్థితిలో బందరు పోలీసు పేరేడ్ గ్రౌండ్ లో వెలిసిన వైసీపీ కార్యాలయంపై ప్రభుత్వం దృష్టి సారించినట్టు సమాచారం. ఎన్టీఆర్‌సీఎం హయాంలో పోలీసు కుటుంబాల సంక్షేమం కోసం క్వార్టర్స్ నిర్మించారు. ఇవన్నీ ఇప్పుడు శిథిలావస్థకు చేరుకున్నాయి. ప్రస్తుత స్థలంలో పోలీసుల క్వార్టర్స్ కట్టకపోతే పోనీ... కనీసం ఈ మైదానంపై వచ్చే ఆదాయంతో పోలీసు శాఖకు సంక్షేమ నిధికి ఊరట లభించేది. కానీ ఒక రాజకీయ పార్టీ విలాసాల కోసం ఇంత భవనం అవసరమా? ఇదీ బందరు ప్రజానీకం ప్రశ్న.

## అయ్యన్నపాత్రుడు... మా అందరికీ ఆదర్శం



**అమరావతి (జర్నలిస్ట్ ఫైల్):** అధికారంలో ఉన్నా, లేకపోయినా ప్రజల సమస్యల పరిష్కారం కోసం పని చేసే వ్యక్తి అయ్యన్నపాత్రుడు అని మంత్రి నారా లోకేష్ కొనియాడారు. స్పీకర్ గా అయ్యన్నపాత్రులు ఎన్నికైన సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ.. ఆయనకు గతంలో క్షణికావేశం ఉండేదని.. ఇక ఆ అవకాశం లేకుండా పోయిందని నవ్వులు పూయించారు. 25 ఏళ్ల వయస్సులోనే ఆయన ఎమ్మెల్యేగా గెలుపొందారని గుర్తు చేశారు. ఏడు సార్లు ఒక్క నియోజకవర్గం నుంచే ఆయన ఎమ్మెల్యేగా గెలవడం గొప్పవిషయమన్నారు. తాను పంచాయతీ రాజ్ మంత్రిగా ఉన్న సమయలో అయ్యన్న పాత్రుడి సలహాలు తీసుకున్నానని గుర్తు చేశారు.

# ఇక సర్ ప్లస్ స్టేట్..

## మాజీ ఆర్థిక మంత్రి యనమల



**అమరావతి (జర్నలిస్ట్ ఫైల్):** గత ఐదేళ్లలో వైసీపీ విధ్వంసకర పాలన సాగించిందన్నారు మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు. ప్రజాస్వామ్యంలో చట్టసభలకు చాలా ప్రాముఖ్యత ఉందని.. ప్రజల అవసరాలు తీర్చడానికే చట్టసభలు ఏర్పడ్డాయని పేర్కొన్నారు. శాసనసభలో గత ఐదేళ్లు దారుణమైన విధానాలు అవలంభించారన్నారు. ప్రతిపక్షాన్ని అణచివేసి మాట్లాడే అవకాశాన్ని ఇవ్వలేదని.. ప్రతిపక్ష శాసన సభ్యులు మాట్లాడే ప్రయత్నం చేస్తే సస్పెండ్ చేసేవారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

ప్రతిపక్షాన్ని అవమానపరిచారు కాబట్టే అంత దారుణంగా ఓటమిపాలయ్యారన్నారు. ఏ ప్రభుత్వమైనా చట్టసభల్లో డిబేట్స్ జరిగే విధానాన్ని అవలంభించాలని.. మా ప్రభుత్వం దానికి అనుకూలంగా వ్యవహరిస్తుందని వ్యాఖ్యానించారు. ప్రస్తుతం వ్యవస్థలను పునరుద్ధరించి గాడిలో పెట్టాలన్నారు. అసెంబ్లీలో జగన్ ప్రతిపక్ష పాత్ర పోషించాలని కోరుకుంటున్నానని.. దోచుకునే నాయకత్వం పోయి, కమిటెడ్ నాయకత్వం వచ్చిందని కామెంట్స్ చేశారు. దివాలా తీసిన రాష్ట్రాన్ని సర్ ప్లెస్ రాష్ట్రంగా చెవుకునే అవకాశం వచ్చిందని.. మోడీ, చంద్రబాబు, పవన్ నాయకత్వం పని చేస్తుందని వ్యాఖ్యానించారు.

## విద్యావ్యవస్థ బాగుపడాలంటే 117 జీవో రద్దు కావాలి

**ఏపీ స్టేట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు నల్లపల్లి విజయ్ భాస్కర్**



**అనంతపురం ( జర్నలిస్ట్ ఫైల్ ) :** ఆంధ్రప్రదేశ్ లో విద్యా వ్యవస్థ బాగుపడాలంటే పాఠశాలల విలీనానికి కారణం అయిన 117 జీవో కచ్చితంగా రద్దు కావాలని ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు నల్లపల్లి విజయ్ భాస్కర్ అన్నారు. శనివారం విజయ్ భాస్కర్ మాట్లాడుతూ గత ప్రభుత్వం లో అనాలోచితంగా విడుదల చేసిన 117 జీవో వల్ల రాష్ట్ర వ్యాప్తంగా వేల సంఖ్య లో ప్రాథమిక పాఠశాలల్లోని 3,4,5 తరగతులు, ప్రాథమికోన్నత పాఠశాలల్లోని 6,7,8 తరగతులు ఉన్నత పాఠశాలల్లో విలీనం కావడం వల్ల విద్యార్థులు కాలినడకతో ఉన్నత పాఠశాలలకు వెళ్లలేక బడి మానేశారని చెప్పారు. పాఠశాలల విలీనం తో సెకండరీ గ్రేడ్ టీచర్ పోస్టులు వేల సంఖ్యలో రద్దు కావడం వల్ల డి ఎస్సీ లో టీచర్ పోస్టులు తగ్గాయని అన్నారు. నాడు - నేడు కార్యక్రమం ద్వారా వేల సంఖ్యలో పాఠశాలలకు ఎన్నో మౌలిక సదుపాయలు కల్పించిన తర్వాత ఆ పాఠశాలలను విలీనం చేయడం వల్ల తరగతి గదులు నిరూపయోగంగా మారాయని అన్నారు. ప్రస్తుత విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ పాదయాత్ర సందర్భంగా 117 జీవో ను రద్దు చేసి విద్యావ్యవస్థను గాడిలో పెడతానని మాట ఇచ్చారని గుర్తు చేశారు. రాష్ట్రం లో విద్యావస్థ కుంటు పడడానికి కారణం అయిన 117 జీవో ను వెంటనే రద్దు చేసి విలీనం అయిన పాఠశాలలకు పూర్వ వైభవం తీసుకురావాలని కోరారు.

## టీటీడీలో ధరల తగ్గింపు వార్తలు పుకార్లే స్పష్టం చేసిన ఈవో



**తిరుమల ( జర్నలిస్ట్ ఫైల్ ) :** తిరుమలలో శ్రీవారి స్పెషల్ దర్శనం టికెట్లు, లడ్డు ప్రసాదం ధరలలో తగ్గింపు అంటూ వస్తున్న వార్తలను టీటీడీ ఖండించింది. ఆంధ్రప్రదేశ్ లో టీడీపీ కూటమి అధికారంలోకి వచ్చాక తిరుమలలో పలు మార్పులు చేశారు. టీటీడి కొత్త ఈవో గా వచ్చిన శ్యామలరావు దేవస్థానంలో భక్తుల ఇబ్బందులపై దృష్టిపెడుతూ.. వరుస సమీక్షలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే తిరుమల తిరుపతి దేవస్థానంలో స్పెషల్ దర్శనం, లడ్డు ప్రసాదం ధరలు 50 శాతానికి తగ్గించినట్లుగా వార్తలు వస్తున్నాయి.

స్పెషల్ దర్శనం ధరలు గతంలో 300 ఉండగా ఇప్పుడు 200 చేశారని, లడ్డు ప్రసాదం ధర గతంలో 50 ఉండగా.. దానిని 25 లకు తగ్గించారని ప్రచారం జరుగుతుంది. ఈ మేరకు ప్రభుత్వం జీవో జారీ చేసిందని వరుస కథనాలు వెలువెత్తాయి. దీనిపై టీటీడీ ఈవో శ్యామలరావు స్పందించారు. టీటీడీ స్పెషల్ దర్శనం, లడ్డు ధరల తగ్గింపు వార్తల్లో నిజం లేదని, దీనిపై ప్రభుత్వం ఎటువంటి జీవో విడుదల చేయలేదని స్పష్టం చేశారు. సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు చేస్తూ భక్తులను మోసగిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. అదేవిధంగా భక్తులు దళారులను నమ్మి మోసపోవద్దని సూచించారు.

జర్నలిస్ట్ ఫైల్

మీరు చందాదారులుగా చేరాలనుకుంటున్నారా..
సకాలంలో పేపరు అందడం లేదా..
సంప్రదించండి - 7661805968

అతితక్కువ ఖర్చుతో పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ,
ప్రారంభోత్సవం, శ్రద్ధాంజలి, పేరుమార్పు, లీగల్ ప్రకటనలకు...
సంప్రదించండి - 7416812467

Edited, Printed and Published by D.Ajay at Express Printers and Publishers D.No. 3-28-1, Brundavan Gardens, Guntur (A.P)-522006. RNI No. 52813/1993.
Administration Office : 126-352, Between 4th & 5th lanes , Kodandarama Nagar, Gorlavaripalem Donka, Gorantla, Guntur (AP)-522034. Ph 8106539118, 7416812467